పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 93 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 04-7-2026 పేజీలు 12 వెల 5/-

## జూపల్లి X హరీశ్

**బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లకు జూపల్లి లేఖ**

**ప్రెస్ క్లబ్‌లో చర్చకు రావాలంటూ సవాల్**

**దానిపై సంగారెడ్డిలో స్పందించిన హరీశ్**

**తప్పుడు ప్రచారాలు మానుకోవాలని లేఖ**

**సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వచ్చిన జూపల్లి**

**తనది పాలమూరు పౌరుషం.. హరీశ్‌ది పలాయనవాదం అంటూ వ్యాఖ్య**





**హైదరాబాద్ జూలై 3 మీడియా టుడే**
రాష్ట్ర అప్పులకు సంబంధించి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య గురువారం ప్రారంభమైన సవాళ్ల పర్వం శుక్రవారం కూడా కొనసాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు సవివరంగా లేఖ రాసిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. దీనిపై 'సాయంత్రం 5 గంటలకు చర్చిద్దాం రమ్మ'టూ సవాల్ విసిరారు. దీనికి హరీశ్‌రావు.. బీఆర్ఎస్ హయాంలో అప్పుల గురించి శాసన సభలోనే చెప్పానని, జూపల్లి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని అన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు చేసిన అప్పుల వివరాలతో జూపల్లికి ఆయన లేఖ కూడా రాశారు. అయినప్పటికీ.. శుక్రవారం ఉదయం చేసిన సవాల్ మేరకు సాయంత్రం 5 గంటలకు జూపల్లి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. చర్చకు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎవరూ రాకపోవడంతో మీడియాను ఉద్దేశించి మాట్లాడి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.8.21 లక్షల కోట్ల అప్పుల భారం మిగిల్చారని ఆరోపించారు. గురువారం ఇదే అంశంపై గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద చర్చకు బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ నేతలు ఆహ్వానించడం, అక్కడికి వస్తున్న కేటీఆర్‌ను పోలీసులు అడ్డుకోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల వివరాలను గన్ పార్కు వద్ద మీడియాకు జూపల్లి వివరించారు. శుక్రవారం ఆ వివరాలతో కూడిన లేఖలను కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు వాట్సాప్ ద్వారా పంపారు.

## 'మెట్రో'పై మరోసారి
# కిషన్‌రెడ్డికి లేఖ

**- ప్రాజెక్టుపై స్తబ్దత నెలకొనడంతో ప్రభుత్వం నిర్ణయం**

**- మదింపు బృందంలో రాష్ట్ర ప్రతినిధిని ప్రకటించిన సర్కారు**

**- ఇంకా ప్రకటించని కేంద్ర ప్రభుత్వం.. ఎస్‌బీఐ క్యాప్స్ స్పందన శూన్యం**

**- స్పీడు పెంచాలంటూ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్, జూలై 3 మీడియా టుడే**
మెట్రో రైలు ప్రాజెక్టు విషయంపై కేంద్ర మంత్రులను కలిసి చర్చించినా స్తబ్దత వీడకపోవడంతో.. స్పీడు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. "రెండు వారాలు గడిచినా కేంద్రం నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఎస్‌బీఐ క్యాప్స్ (క్యాపిటల్ మార్కెట్) నుంచి స్పందన లేదు. దీనిపై ఎలా ముందుకెళదాం? స్పీడు పెంచకపోతే ఈ అంశం మరింత ఆలస్యానికి గురవుతుంది. ఎలాగైనా వెంటపడాల్సిందే" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అన్నారు. అయితే అందుకు ముందుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మరోసారి లేఖ రాద్దామని చెప్పారు. మెట్రో రైలు ప్రాజెక్టుపై శుక్రవారం ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మెట్రో ప్రాజెక్టుపై రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి.. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వనీ వైష్ణవ్‌లతో సమావేశమై చర్చించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా మొదటి దశ వ్యయాన్ని మళ్లీ మదింపు చేసేందుకు, రెండో దశ వ్యయ అంచనాలను నిర్ధారించేందుకు ఎస్‌బీఐ క్యాప్స్‌కు బాధ్యతలు అప్పగించారు. క్యాప్స్ బృందంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరో అధికారిని ప్రతినిధు లుగా చేర్చాలని నిర్ణయించారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతినిధిగా మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌ను ప్రకటించింది. కానీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తన ప్రతినిధిని ప్రకటించలేదు. పైగా.. ఎస్‌బీఐ క్యాప్స్ కూడా బృందాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ అంశంపై స్తబ్దత నెలకొంది. ఇప్పటికే మొదటి దశ కోసం జపాన్ ఇచ్చిన రుణం రూ.13,600 కోట్లు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎ?ఫసీ) వద్ద ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి మొదటి దశ ప్రాజెక్టును అప్పగించడానికి ఎల్అండ్‌టీతో రూ.15 వేల కోట్లతో ఒప్పందం కుదిరింది. ఇందులో రూ.13,600 కోట్లను రుణం రూపంలో తీసుకోవాలనుకున్న ప్రభుత్వం.. మిగతా రూ.1400 కోట్లను ఎల్అండ్‌టీకి చెల్లించింది. అయితే దీనిని తిరిగి మదింపు చేయాలన్న బాధ్యతలను ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించినా.. ఇంకా ముందడుగు పడలేదు.

# సీమకు నవ శకం

**జిందాల్ రాకతో మనదిక ఉక్కు రాష్ట్రం: సీఎం**

**గ్రీన్ ఎనర్జీతో తొలి గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఇదే**

**సీమలోని ఖనిజాలతో ఇక్కడ సంపద సృష్టి**

**రతనాల సీమ చేస్తానని చెప్పా.. అన్నట్టే స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్స్‌కు శ్రీకారం**


**రూ.లక్ష కోట్లతో మదనపల్లెలో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్**

**11.50 లక్షల కోట్ల పెట్టుబడుల్లో సీమకే రూ.4.58 లక్షల కోట్లు రాక**

**9 లక్షల ఉద్యోగాల్లో సీమకు 3.50 లక్షలు**

**కడప జిల్లా జమ్మలమడుగులో జిందాల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన**

**విజయనగరంలోని జిందాల్ ఇండస్ట్రియల్ పార్కుకు వర్చువల్‌గా భూమిపూజ**





**కడప, జూలై 3 మీడియా టుడే**
రాయలసీమకు నవశకం మొదలైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జిందాల్ స్టీల్ ప్లాంట్ రాకతో ఏపీ ఉక్కు రాష్ట్రంగా అవతరించనున్నదని తెలిపారు. కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో శుక్రవారం స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులను కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, జేఎ?సడబ్ల్యూ సంస్థ చైర్మన్ సజ్జన్ జిందాల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో తలపెట్టిన జిందాల్ ఇండస్ట్రియల్ పార్కు కోసం వర్చువల్‌గా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... రాయలసీమ చరిత్రలోనే ఇది ఒక మైలురాయి అని, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అందరి కల ఈరోజు నిజమైందని అన్నారు. ఇక్కడ లభించే ఖనిజ సంపదను ఇక్కడే సంపద సృష్టికి వినియోగిస్తామని ప్రకటించారు. "జిందాల్ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టింది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను మీ రెండో నివాసం చేసుకుని పెట్టుబడులు పెట్టాలని సజ ?జన్ జిందాల్‌ను అడిగాను. ఆయన సుముఖత వ్యక్తం చేశారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారు. 1.30 గంటలు అవుతున్నా ఒక్కరు కూడా ఇక్కడ నుంచి కదలలేదు. దీన్నిబట్టి రాయలసీమకు అన్నీ మంచి రోజులేనని తేలిపోతోంది" అని చంద్రబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**సీమ అభివృద్ధి.. నా బాధ్యత..**
"స్టీల్ ప్లాంట్‌కు జగన్ ఆనాడు మోసపూరిత శంకుస్థాపనలు చేశారు. 2019 డిసెంబరులో, 2023లో రెండుసార్లు భూమి పూజ చేశారు. కానీ, ఒక తట్ట మట్టి పోయలేదు. ఒకచిన్న బిల్డింగ్ కూడా కట్టలేదు. అన్ని అడ్డంకులూ తొలగించుకొని వచ్చాం. ప్లాంట్ నిర్మాణానికి 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు దశల్లో రూ.4,500కోట్లు, రూ.11,850కోట్లు...సోలార్ ఎనర్జీకి రూ.20,350కోట్లు...మొత్తం కలిసి రూ.36,700కోట్లు ఖర్చు చేయబోతున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి చూపించే బాధ్యత ఈ ప్రాంత బిడ్డగా నాది. విధ్వంసమైన రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం తేవాలని మోదీ నాయకత్వంలో నేను, పవన్‌కల్యాణ్ 2024లో మీ వద్దకు వచ్చాం. మమ్మల్ని మీరు గొప్పగా ఆశీర్వదించారు. ఎన్నో అవాంతరాలు, ఎన్నో అవమానాలు దాటుకొని ఈరోజు రాయలసీమ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించుకున్నాం. నాకు స్వార్థం లేదు. రాయలసీమ రాళ్ల సీమ కాదు...రతనాల సీమ అని నిరూపించాలనేదే నా లక్ష్యం. స్టీల్‌ప్లాంట్ పూర్తి చేయించి.. ఉద్యోగాలిప్పించే బాధ్యత నాది. రాష్ట్రానికి 11.50 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే, అందులో రూ.4,58,288కోట్ల పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 9లక్షల మందికి ఉద్యోగాలు రానుండగా, అందులో సీమవాసులకు 3.50లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

## ఉగ్రవాదం ఆగేదాకా..
# నీరు వదిలేది లేదు..

**సింధు జలాలపై భారత్ కఠిన వైఖరి..**



**న్యూఢిల్లీ, జులై 3 :మీడియా టుడే**
సింధు జలాల ఒప్పందం(ఇండస్ వాటర్స్ పై పాకిస్థాన్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది భారత్. సరిహద్దుల్లో ఉగ్రవాదానికి పాక్ తన మద్దతును తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఐడబ్ల్యూటీ అమలును నిలిపివేయాలనే తమ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఆ దేశం అంతర్జాతీయ వేదికలపై చేస్తున్న ప్రచారం, బెదిరింపు వ్యాఖ్యలు తమ నిర్ణయాన్ని ఏమాత్రం ప్రభావితం చేయవని తేల్చిచెప్పింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. 'సరిహద్దుల్లో ఉగ్రవాదానికి పాక్ శాశ్వతంగా స్వస్తి పలకాలి. అప్పటివరకు భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు.

ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినంత కాలం సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తాం' అని అన్నారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడంతో.. భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేసిందని ఆయన గుర్తుచే శారు. కాగా.. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం సింధు నది, దాని ఉపనదుల జలాల పంపిణీ, వినియోగాన్ని నియంత్రిస్తోంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాక్ ఈ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశాయి. అయితే మారుతున్న పరిస్థితులు, సరిహద్దు ఉగ్రవాదం నేపథ్యంలో ఒప్పందం కొనసాగింపుపై భారత్ తన వైఖరిని కఠినతరం చేసింది. ఇటీవల పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ ఈ డీల్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమల్లో ఉందని వ్యాఖ్యా నించారు. ఇక.. ఆ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. ఒప్పందం పునరుద్ధరణ జరక్కపోతే అణు ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. సింధు జలాల ఒప్పందం నిలిపివేసిన నేపథ్యంలో.. ఆ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం భారత్‌కు ఎలాంటి బాధ్యతలూ వర్తించవని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. సార్వభౌమ దేశంగా తీసుకున్న నిర్ణయాలపై ఎలాంటి మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్‌కూ అధికారం లేదని కూడా స్పష్టం చేసింది. అదే సమయంలో అఫ్గానిస్థాన్‌పై పాక్ సైన్యం జరిపిన వైమానిక దాడులనూ తీవ్రంగా ఖండించింది భారత్. ఆ దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా పలువురు పౌరులు ప్రాణాలు కోల్పోవడం పట్ల కేంద్ర విదేశాంగ శాఖ సంతాపం తెలిపింది. అఫ్గాన్ సార్వభౌమా ధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ తన మద్దతును కొనసాగిస్తుందని పేర్కొంది.

## ప్రభుత్వం కూల్చివేతకు 180 కోట్లు?

**ఓ కార్పొరేట్ సంస్థ పక్కా వ్యూహం**

**మాజీ మంత్రి ఆదేశంతో బేరసారాలు**

**పోలీసుల విచారణలో నిందితుల వెల్లడి**



**చెన్నై, జూలై 3 మీడియా టుడే**
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం కూల్చివేతకు ఏకంగా రూ.180 కోట్లు కేటాయించారని, ఓ కార్పొరేట్ సంస్థ దీనికి సంబంధించి వ్యూహరచన చేసిందని ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తులు విచారణలో చెప్పినట్టు తెలిసింది. స్థానిక గిండిలోని ఓ హోటల్లోనే ఈ వ్యూహరచన జరిగిందని, తాము కూడా అక్కడ వారం రోజుల పాటు బస చేశామని వారు వెల్లడించినట్లు సమాచారం. యూట్యూబర్ తిరునావుక్కరసు, మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ, ఆయన తమ్ముడు అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు తాము ఈ బేరసారాలు సాగించినట్లు వారు అంగీకరించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. టీవీకే ప్రభుత్వం కూల్చివేతకు సహకరిస్తే రూ.35 కోట్లు ఇస్తామంటూ ఓ యూట్యూబర్ తనను సంప్రదించాడని టీవీకే ఎమ్మెల్యే ఇళయరాజా ఇటీవల పోలీసులకు ఫి ర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో వైపు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ, ఆయన సోదరుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# పోలీసు కొలువుల జాతర

**5 వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వ ఆమోదం**


**200 ఎస్సై పోస్టులు, 3,697 సివిల్, 1,052 ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్**




**హైదరాబాద్, జూలై 3 మీడియా టుడే**
తెలంగాణ పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 5 వేల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు శాఖలో ఖాళీల పరిస్థితి, శాఖ అవసరాలు, ఆర్థిక భారం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం నియామకాలకు పచ్చజెండా ఊపింది. భర్తీ చేయనున్న 5,000 పోస్టుల్లో సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 148, ఆర్మ్డ్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 14, తెలంగాణ స్పెషల్ పోలీస్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 12, ఎస్ఏఆర్ సీపీఎల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 3, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ 23 పోస్టులు ఉన్నాయి. అలాగే, సివిల్ కానిస్టేబుల్ 3,697, ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ 1,052, ఎస్ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్ 24, డ్రైవర్ కాన్స్టిస్టబుల్ 20, మెకానిక్ కానిస్టేబుల్ 7 పోస్టులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి ద్వారా ఈ పోస్టులను నేరుగా భర్తీ చేయనున్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల నుంచి స్థానిక కేడర్ వారీగా ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు తదితర సమాచారాన్ని సకరించి, వీలైనంత త్వరగా నియామక నోటిఫికేషన్‌తో పాటు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈ నిర్ణయంతో పోలీసు ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులకు ఊరట లభించింది.

# శ్రీ విఘ్నేశ్వరాలయంలో ఘనంగా చతుర్థి పూజలు

**- సంకటాలు తొలిగించే సంకష్టహర చతుర్థి - నిజ జేష్ఠ మాసం అత్యంత పవిత్రమైనది**



**మంథని జూలై 03 (మీడియా టుడే):** నిజ జేష్ఠ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్థి ఎంతో పవిత్రమైనది. నాలుగు సంవత్స రాలకు ఒకసారి వచ్చే అధికమా సంలో శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. సంకష్టహర చతుర్థి సందర్భంగా శుక్రవారం గణనాథుని ఆలయములో భక్తులు విగ్నేశ్వరుని దర్శించుకుని పునీతులయ్యారు. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయి. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అధిక మాసంలో వచ్చే చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయష్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలు తీరడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిజ జేష్ఠ మాసంలో వచ్చిన చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శుక్రవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన చవితి తిథి రోజున నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలంటే "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9. 38 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పిం చడం అలాగే 21 ఉండ్రాళు ్ళ నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

**ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**స్వయంగా ఆర్టిసి బస్సును నడుపుతూ బస్ సర్వీస్ ప్రారంభోత్సవం**




**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళల చిరకాల కోరిక మేరకు కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు ఈ నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంగా బీర్ల ఐలయ్య బస్సు నడుపుతూ బస్సు సర్వీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కొరటికల్ నుండి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ బస్సు సర్వీసు ద్వారా ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన గ్రామీణ రహదారులపై కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం, ఇప్పటికే ఉన్న సర్వీసులను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. గతంలో నష్టాల్లో ఉన్న తెలంగాణ ఆర్టీసీని ప్రజా పాలన ప్రభుత్వం సమర్థవంతమైన నిర్ణయాలతో క్రమంగా లాభాల బాట పట్టించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం ద్వారా లక్షలాది మంది మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని, ఇది ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని డిపోల బస్సులు ఆపాలని రహీంఖాన్ పేట బస్టాప్ వద్ద ధర్నా

**ఎక్స్ప్రెస్, డిలక్స్, రాజధాని తదితర అన్ని రకాల బస్సులు ఆపాలి- సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో..**

**ఆయా డిపో మేనేజర్లతో చరవాణిలో సమస్యను వివరించి సానుకూలంగా వ్యవహారింపచేసిన ఎస్సై లక్ష్మీనారాయణ**





**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామం శుక్రవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలని, ఎక్స్ప్రెస్ మరియు డీలక్స్,రాజధాని, గరుడ, బస్సులను ఆపాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సుమారు పది గ్రామాలకు కూడలిగా ఉన్న రహీంఖాన్ పేట గ్రామం బస్టాప్ వద్ద బస్సులు ఆగక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారనీ , రహీంఖాన్ పేట స్టేజినీ ఎస్సార్ లో నమోదు చేసి అన్ని బస్సులు ఆపాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు డిపో మేనేజర్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలకు విన్నవించుకున్న కూడా స్పందన లేదన్నారు. కరోనా ముందు నడిపిన బస్సులన్నీ పునరుద్ధరణ చేసి యధావిధిగా నడపాలని అన్నారు. ఈ ఆందోళనలో ఎస్ఐ లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని తొర్రూరు, యాదగిరిగుట్ట,సూర్యాపేట డిపో మేనేజర్లతో ఫోన్లో మాట్లాడి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య,సిపిఐ మండల్ కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు కూరేళ్ళ మచ్చగిరి ఈ కార్యక్రమానికి మద్దతుగా రహీంఖాన్ పేట సర్పంచ్ సుధాగాని కళావతి లింగయ్య ,కూరెళ్ల సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,తుక్కాపురం సర్పంచ్ సంగపాక శ్రీవాణి మహేష్, పుల్లాయగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్,రాఘవాపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కలువల నరసయ్య, మారుపాక అంజయ్య, జక్క దయాకర్ రెడ్డి కూరెళ్ల ఉప సర్పంచ్ అనుమతుల రమేష్, పుల్లాయగూడెం ఉపసర్పంచ్ తండా రమేష్,తాళ్లపల్లి నర్సయ్య,సోమన బోయిన నరసింహ, మారుపాక యాదయ్య, బత్తిని లింగయ్య, మజ్జిగ నరసయ్య, వీరితోపాటు రహీంఖాన్ పేట, కూరెళ్ల, పుల్లాయగూడెం రాఘవపురం, తుక్కాపురం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అత్యంత సీనియర్ పాత్రికేయులు ఉద్యమకారులు, సామాజిక కార్యకర్త, రాజకీయ విశ్లేషకుడు, పాశం యాదగిరి జన్మదిన శుభాకాంక్షలు

**నాగార్జునసాగర్ నియోజకవర్గం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

అత్యంత సీనియర్ పాత్రికేయులు ఉద్యమకారులు మరియు తెలంగాణ ఐక్య కార్యచరణ సమితి కన్వీనర్. తొలిదశ 1969 తెలంగాణ ఆందోళనల్లో చురుగ్గా పాల్గొని పోరాడిన వారు. తెలంగాణలోని ప్రసిద్ధ రాజకీయ విశ్లేషకులు, తత్వవేత్త, ప్రాచీన హైదరాబాద్ నగర చారిత్రిక విజ్ఞానసర్వస్వం పాశం యాదగిరి గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు !పాశం యాదగిరి గారు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,సామాజిక కార్యకర్త,రాజకీయ విశ్లేషకుడు మరియు ఉద్యమకారుడు. తెలంగాణ సంస్కృతి,భాషా పరిరక్షణ కోసం మరియు స్థానిక జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం గళమెత్తే నిఖార్సైన వ్యక్తిత్వానికి ప్రసిద్ధి. సమకాలీన రాజకీయ పరిణామాలు,పార్టీల ఫిరాయింపులు,మరియు ప్రభుత్వ విధానాలపై నిష్పక్షపాతంగా,కుండబద్దలు కొట్టినట్లు విశ్లేషణలు ఇస్తుంటారు. మలిదశ ఉద్యమంలో ఆయన తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటికీ తెలంగాణ అస్థిత్వం మరియు హక్కుల కోసంనిరంతరం పోరాడే తెలంగాణ వాదులకు పెద్ద దిక్కు మార్గదర్శకులు. పాశం యాదగిరి గారు హైదరాబాద్ రాష్ట్రంలో జన్మించి, ఉర్దూ మాధ్యమ పాఠశాలలో చదువుకున్న వారు. ప్రారంభ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. రాజకీయ పార్టీలు రాష్ట్ర విభజన ఆలోచనను తమ విధానంగా స్వీకరించడానికి ముందే, 1990వ దశకంలోనే పాశం యాదగిరి ఇతరులతో కలిసి ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతీయాభిమానం,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సుదీర్ఘ కాలం పాటు పోరాడారు. ఆయన హైదరాబాద్ జిందాబాద్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. నిజమైన అభివృద్ధిని సాధించేందుకు ఆయన అనేక బహిరంగ సభలను నిర్వహిస్తూ, వాటికి హాజరయ్యారు. తెలంగాణ మరియు ఇతర రాజకీయ విశ్వాసాలపై ఆయనకున్న ఆలోచనలు, దృక్పథాలు తరతరాల వారిని తమ అభిప్రాయాలను పునఃపరిశీలించుకునేలా, సవరించుకునేలా ప్రభావితం చేశాయి. పాశం యాదగిరి గారు హైదరాబాద్ ప్రాంతాల స్థలనామాల విషయంలో నిపుణులు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సంక్షోభం,ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు మరియు సమకాలీన విషయాలకు సంబంధించిన వివిధ అంశాలపై రాజకీయ నాయకులకు మరియు పాత్రికేయులకు సలహాలు ఇస్తారు. ఉద్యమ ప్రస్థానం. 1) తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి ఆయన ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఏర్పాటైన తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితికి కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తించారు. 2) సాంస్కృతిక రక్షణ తెలంగాణ భాష,యాస, సంస్కృతి మరియు స్థానిక గుర్తింపును కాపాడటం కోసం నిరంతరం గొంతుకెత్తుతుంటారు. జర్నలిజం రంగం సీనియర్ పాత్రికేయుడు తెలుగు మీడియా రంగంలో అత్యంత సీనియర్ జర్నలిస్టులలో ఒకరిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఆయన గతంలో 'ఉదయం' వంటి పలు ప్రముఖ వార్తాపత్రికలలో కీలక బాధ్యతల్లో పనిచేశారు. ఆ తరువాత జర్నలిజం పాఠశాలల సలహాదారు. జర్నలిజం విద్యను అభ్యసించే ఎంతో మంది యువతకు మార్గనిర్దేశం చేస్తూ, జర్నలిజం పాఠశాలలకు సలహాదారుగా వ్యవహరిస్తున్నారు. మరియు నిర్భీత విశ్లేషణలు వివిధ వార్తా ఛానళ్ల,డిజిటల్ ప్లాట్ఫారమ్లలో సమకాలీన రాజకీయ,సామాజిక అంశాలపై నిష్పాక్షికమైన మరియు కఠినమైన విశ్లేషణలు ఇస్తుంటారు. తెలంగాణ భాష, యాస,మరియు సంస్కృతిని అవహేళన చేసే ధోరణులపై ఆయన తీవ్రంగా స్పందిస్తుంటారు .మీడియాలో ఆధిపత్యంపై పోరాటం,ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ, మీడియా రంగంలో స్థానిక తెలంగాణ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలు మరియు అక్రిడిటేషన్ల కేటాయింపులపై ఆయన నిరంతరం ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ మీడియాలో ఆంధ్రా పెత్తనం



అక్రిడిటేషన్లపై పాశం యాదగిరి గారి తీవ్ర ఆక్షేపన తెలంగాణ రాష్ట్రంలో మీడియా అక్రిడిటేషన్ల కేటాయింపు ,వార్తా ఛానళ్ల యాజమాన్యాల తీరుపై సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వరాష్ట్రంలోనూ స్థానిక జర్నలిస్టులకు ఇంకా తీరని అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి నప్పటికీ, మీడియా రంగంలో ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారి ఆధిపత్యమే నడుస్తోందని యాదగిరి స్పష్టం చేశారు. తెలంగాణలో పనిచేస్తున్న స్థానిక జర్నలిస్టులను పక్కనపెట్టి, ప్రస్తుతం మొత్తం ఆంధ్రా ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకే ఇక్కడ అక్రిడిటేషన్ల కార్డులు ఎక్కువగా ఇస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. స్థానికులకు దక్కాల్సిన గుర్తింపు అన్యాక్రాంతమవుతోందని మండిపడ్డారు. అంతేకాకుండా, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియాలో ఉన్న యాజమాన్యాల పరిస్థితిని ఆయన వేలెత్తి చూపారు. రాష్ట్రంలో కేవలం వి6 (ఎ6), టి న్యూస్ (ఒ చీవషం) ఛానళ్లు మినహాయిస్తే, మిగిలిన ప్రధాన వార్తా ఛానళ్లన్నీ ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లోనే నడుస్తున్నాయని యాదగిరి వెల్లడించారు. స్వరాష్ట్రంలో తెలంగాణ జర్నలిస్టుల హక్కులు,మీడియా నియంత్రణ ఇంకా ఇతరుల చేతుల్లోనే ఉండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం, 2013, ప్రతిభా పురస్కారం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి కృషి చేసిన రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది ప్రముఖులలో ఒకరిగా పాశం యాదగిరి గారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రూ.కోటి నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

# రక్తదానం - మహాదానం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 03 న్యూస్,** ప్రపంచ మెకానిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని థలసేమియా బాధిత చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రక్తదాతలను అభినందిస్తూ, రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమైన గొప్ప సేవ అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 196 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, థలసేమియా బాధిత చిన్నారులకు ఆశాకిరణాలుగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, రక్తదాతలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు. ఇట్టి కార్యక్రమం వరల్డ్ మెకానిక్స్ డే టూవీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు నరేందర్ యాదవ్, రమేష్ రావు, కె నరసింహ ,విష్ణువర్ధన్ రెడ్డి,మరియు నాయకులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, మదారి రమేష్, పో రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సునీత బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు. "ఒక రక్తదానం -- ఎన్నో ప్రాణాలకు జీవదానం."రక్తదాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

## చందన మరియు సాయి చరణ్ రెడ్డి ల వివాహ వేడుకలో పాల్గొన్నా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 3 న్యూస్,** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో గల ఎస్ పి ఆర్ కన్వేషన్ హాల్లో జరిగిన చందన మరియు సాయి చరణ్ రెడ్డి ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు

## చందన చెరువు వద్ద ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,




**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )జూలై 03 న్యూస్** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెల్ గూడ లో ప్రపంచ మెకానిక్స్ రోజు సందర్భంగా ఆటో మొబైల్స్ అండ్ మెకానిక్స్ టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంతోష్ నగర్, చంపాపేట వారి ఆధ్వర్యంలో చందన చెరువు వద్ద ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ఈ సందర్భంగా 67 సార్లు రక్త దానం చేసిన కిరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లింగోజీ గూడ మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, అక్కి శ్రీశైలం, బొల్లపల్లి కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, కమిటీ సభ్యులు నరేందర్, విష్ణు, ముకుంద రెడ్డి, హరిబాబు గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని బాబు మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, జూలై03/** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని బాబు అనారోగ్యతో మరణించడంతో శుక్రవారం రోజు ఆయన పార్థివదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. వీరివెంటా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కందడి అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో జర్నలిస్టులకు ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్**



**మీడియా టుడే,జూలై 03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు అనేక ఒత్తిడులు, ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని,ఎండనక, వాననక, పగలు--రాత్రి తేడా లేకుండా ప్రజా సేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని, జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన సమయంలో సరైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు, క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వైద్య సదుపాయాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసడెంట్ నరేష్, మండల అధ్యక్షులు సిద్దులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించీన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామం మధిర కాల్వపల్లి గ్రామానికి చెందిన రేంది సంపత్ వివాహం శుక్రవారం రోజు జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. వీరివెంటా సప్పిడీ పురుషోత్తం రెడ్డి, కోరే బిక్షపతి, పల్లెర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది మల్లేశం మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామం మధిర ఇప్పల్లలో శుక్రవారం రోజు బిక్షమయ్య గౌడ్ బంధువు పెద్ది మల్లేశం మరణించడంతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్.వీరివెంటా మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గుట్టలో మోరి సమస్యను వివరిస్తున్న ప్రజలు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్

**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో గల మోరి సమస్యను కమిషనర్‌కి వివరిస్తున్న గడ్డం చంద్రం ,భక్త కన్నప్ప,చింతకింది రాజునేత ,పబ్బాల సాయి, బుక్కాల నరసింహ. వార్డులోని సమస్యలను సానుకూలంగా విని దంతో పాటుగా స్పందించిన మున్సిపల్ కమిషనర్.వీరివెంటా వార్డు ఆఫీసర్ సురేందర్,వార్డు సభ్యులు ఉన్నారు.

## మృతుడు సాయిని బాబు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని బాబు (బాబు టైలర్) అనారోగ్య కారణాలవల్ల మృతి చెందగా స్థానిక పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి అతని కుటుంబాన్ని పరామర్శించి అతని భౌతిక దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ దిగోజు నరసింహ చారి,పిఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, యాదగిరి, అనిల్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ లో పిక్కలు పీకుతున్న వీధి కుక్కలు

**కోతులు పాయ కుక్కలు వచ్చే డాం! డాం! డాం!**

**వీధి కుక్కలను నివారించాలని కోరుతున్న ప్రజలు**



**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మున్సిపాలిటీలో గత నెలలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులను నివారించిన మున్సిపల్ అధికారులు.. కానీ మోత్కూర్ పలు కాలనీలలో విచ్చలవిడిగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.ప్రధాన రోడ్లపై తిరుగుతూ వాహనదారులను పాదాచారులను వెంటాడుతున్నాయి. కోతుల బారి నుండి తప్పించుకున్నామే కానీ వీధి కుక్కల స్వైర విహారంతో పిల్లలు పెద్దలు బయటకు రావాలంటేనే వనకి పోతున్నారు.పిక్కలు పీకుతున్నా వీధి కుక్కలను నివారించాలని మున్సిపల్ అధికారులను కోరుతున్న మోత్కూర్ మున్సిపాలిటీ ప్రజలు.

## డిప్యూటీ సీఎం కాన్వాయ్ మార్పు ఎస్సై పై వేటు

**జూలై 03 (మీడియా టుడే)-:**



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపర్యటన సందర్భంగా జరిగిన ఘటన పోలీసు శాఖలో తీవ్ర చర్చకు దారితీసింది. సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గోపాల్ రెడ్డిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ ఆయనను వీఆర్స్ అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గానికి వెళ్తున్న సమయంలో ముందస్తుగా నిర్ణయించిన అధికారిక మార్గాన్ని అనుసరించకుండా, ప్రత్యామ్నాయ మార్గంలో వాహనాలను తీసుకెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారాన్ని డిప్యూటీ సీఎం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఘటనపై వెంటనే రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్లిన భట్టి విక్రమార్క, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు.అనంతరం జోనల్-2 ఐజీతో పాటు సూర్యాపేటజిల్లా ఎస్పీని ఘటనపై పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. దీంతో పోలీసు ఉన్నతాధికారులు ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టిని కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వివరణ అనంతరం ఎస్ఐ గోపాల్ వ్యవహారంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎస్ఐ గోపాల్ రెడ్డిపై శాఖాపరమైన చర్యలు చేపట్టిన అధికారులు, ఆయనను వీఆర్కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పరిణామం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. అధికారుల షెడ్యూల్, భద్రతా నిబంధనలను అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమనే సంకేతాన్ని ఈ చర్యల ద్వారా ప్రభుత్వం ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఘటనపై మరింత లోతైన విచారణ కొనసాగే అవకాశం ఉన్నట్లు పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## పాఠశాలలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 3 :**

ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పాఠ్యాభ్యాసం, పాఠశాల వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ సబ్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ డోర్ డెలివరీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీలర్లు, డెలివరీ దారులు

**వినియోగదారులకు ఇబ్బందులు కలిగించకుండా చూడాలంటున్న వినియోగదారులు**

మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో గ్యాస్ డోర్ డెలివరీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్యాస్ డీలర్లు,గ్యాస్ గోడౌన్ ఆఫీసు సిబ్బంది. అధికారులు గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగిన ఉపేక్షించేది లేదంటున్నను యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్యాస్ డోర్ డెలివరీలో పారదర్శకత పాటించాలి. ప్రతి వినియోగదారుడి ఇంటికే చేరేలా చూడాల్సిన బాధ్యత డీలర్లదే కానీ డోర్ డెలివరీలో నిర్లక్ష్యంతో పాటు అక్రమాలు, ఆలస్యం, అదనపు వసూళ్లు జరుగుతున్నయని అలాంటి వారిపై చర్యలు లెవా అంటున్న వినియోగదారులు. ప్రతి వినియోగదారునికి సమయానికి సిలిండర్ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదీ గ్యాస్ డీలర్లది, డెలివరీ చేసే సిబ్బందిది. బాధ్యతగా వ్యవహరిం చటం లేనందున వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదులు చేసినను గ్యాస్ ఆఫీసు సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్న వినియోగదారులు. గ్యాస్ బుక్ చేసిన తర్వాత మేసేజ్ వారంలో, నాలుగు రోజుల్లో, ఒక్క రోజులో అంటూ వస్తుంది. కానీ ఓటీపీ రాదు, డిఏసీ రాదు. వచ్చిన తర్వాత అయినా వస్తుందీ అనేది నమ్మకం లేదు. మరుసటి రోజు క్యాన్సల్డ్ అని మేసేజ్ వస్తుంది. మరలా మరలా బుక్ చేసినను ఏదేదో వస్తుంది. అర్థం కాకపోగా బుకింగ్ కాక ఇబ్బందులు పడుతున్నమంటున్నవినియోగదారులు.నిత్యావసరమైనందున ప్రభుత్వం, అధికారులు, గ్యాస్ డీలర్లు, ప్రజలకు, మహిళలకు గ్యాస్ ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని కోరుతున్నారు.

## జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 3**




శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు. తహసిల్దార్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**మర్కూక్ జులై 03(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం లోని శివార్ వెంకటాపూర్ గ్రామం లో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయా నూతన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ గ్రామస్థుల సహకారంతో ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోష దాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం**

**సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్**



**మర్కూక్ జులై 03(మీడియా టు డే )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామానికి చెందిన రుక్మిణి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కు రూపంలో విడుదల అయినా నిధులను గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాలకవర్గ సభ్యులతో కలిసి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిఅన్నారు. ఈకార్యక్రమంలోఉపసర్పంచ్ దేవి విజయరమేష్, రమేష్,శ్రీశైలం, సంజీవ,ప్రభు,మండల యూత్ అధ్యక్షులు శ్యామ్ గౌడ్,సత్తయ్య, బాలరాజు,పరమేష్, బాలచంద్రం,వెంకట్ శంకర్ యాదవలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్ హెచ్ జీ

**మహిళల ఉపాధికి మార్గం - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్ళపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, జూలై 03**





ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ ఢ ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు. వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని వివరించారు. నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి.. మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ (= ూజు×) ఆధ్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టులు ప్రారంభం

**కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించి, సరదాగా మ్యాచ్ ఆడిన ప్రోవీసీ**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 3 :**



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, క్రీడలు, శారీరక దారుఢ్యం (ఫిట్ నెస్), విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, శుక్రవారం నాడు కొత్తగా అభివృద్ధి చేసిన రెండు పికిల్ బాల్ కోర్టులతో పాటు పలు ఇతర ఇండోర్ వినోద సౌకర్యాలను ప్రారంభించింది. విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు విస్తరణగా అభివృద్ధి చేసిన ఈ కొత్త పికిల్ బాల్ కోర్టులను హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రొఫెసర్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర ప్రముఖులతో కలిసి ఒక స్నేహపూర్వక ప్రారంభ మ్యాచ్ ఆడారు. అద్భుతమైన క్రీడా విజయానికి గుర్తింపుగా, పికిల్ బాల్ కోర్టు రిబ్బను కత్తిరించి, కోర్టులను ప్రారంభించవలసిందిగా జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలలో బంగారు పతకం గెలుపొందిన ఆర్కిటెక్చర్ విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్లను ప్రోవీసీ ఆహ్వానించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి, వివిధ క్రీడా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోచ్ లతో కలిసి సాంప్రదాయ పూజ నిర్వహించారు. అదే సందర్భంగా, ప్రొఫెసర్ రావు ఎయిర్ హాకీ, టేబుల్ సాకర్ (ఫూస్ బాల్), స్నూకర్/ఎయిర్ బాల్ పూల్, లూడో, వైకుంఠపాళి (స్నేక్ అండ్ లాడర్), ఇతర ఇండోర్ ఆటలతో సహా అనేక కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించారు. ఇవి విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి మించి వినోదం, విశ్రాంతి కోసం అదనపు అవకాశాలను అందిస్తాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త సౌకర్యాలు కేవలం విద్యా నైపుణ్యాన్నే కాకుండా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంపై గీతం నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కోచ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి, సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ కొత్త క్రీడా, వినోద సౌకర్యాల ఏర్పాటును ఉత్సాహంగా స్వాగతించారు.

## డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించాలని వినతి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 3 :**



అమీన్ పూర్ సర్కిల్: బీరంగూడ డివిజన్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిం చాలని కాలనీ కోరారు. అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కాలనీలో పరిస్థితిని పరిశీలించిన అధికారులు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల హామీపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని స్వీకరించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా వారు అధికారులను కోరారు. కాలనీ ప్రెసిడెంట్ హేమంత్, శేంకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ జిల్లా కలెక్టర్ దంపతులకు కూతురు

**శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 03)**



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెండోసారి తండ్రి అయ్యారు. కలెక్టర్ దంపతులకు మొదటిసారి కుమారుడు జన్మించగా, గురువారం కూతురు పుట్టారు. ఈ శుభవార్తను పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కుమార్తెను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండా పురం లో హక రైతు సేవా కేంద్రంను ప్రారంభించిన ఎంపీ డికె.అరుణమ్మ

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధిలిజి నాగరాజు (జూలై 03)**



గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండలం కొండ పురం గ్రామంలో హక రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ ముందుగా ఎంపీ డికె.అరుణమ్మని శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూ రైతులకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేందుకు రైతు సేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హక రైతు సేవా కేంద్రాలను వినియోగించుకొని వ్యవసాయ సేవలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, ఉప సర్పంచ్ బీమ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ, దేవేందర్ రెడ్డి,రఘు గౌడ్, తిమ్మప్ప, సూర్యకాంతరెడ్డి,మంగ్లీ వీరేశ్,హనుమంతు,రంగ రెడ్డి,కొండా పురం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

## సాగు విస్తీర్ణం పెంపొందేలా కృషి చేయాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాదు జులై 3 (మీడియా టుడే ప్రతినిధి):** నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహిస్తూ జిల్లాలో ఈ సీజన్ లో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ ప్రాంతంలో గుర్తించిన స్థలం అనుకూలతపై చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం, పొరుగు జిల్లాలకు సెంటర్ పాయింట్ కావడంతో లక్కంపల్లి సెజ్ స్థలం ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అయితే ఆయిల్ పామ్ పంటను సేకరించే కలెక్షన్ సెంటర్లను రైతులకు అనువైన ప్రాంతాలలో అందుబ ాటులో ఉంచాలని ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా మాక్లూర్, డొంకేశ్వర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, సిరికొండ మండలాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఒక్కో మండలంలో కనీసం 100 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చూడాలన్నారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను కలుస్తూ, ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలన్నారు. మండలాలలోని రైతు వేదికలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి, అంతర పంటల సాగుకు గల అవకాశాలు తదితర అంశాలను వివరించాలని, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం సరిపడా మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎంతో లాభదాయకమైనందున ఈ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తోందని, ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ప్రీ యునిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కిరణ్, ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో చైతన్య నగర్ ఎస్సీ స్మశాన వాటికలో

# స్నానాల గదులు, విడిది గృహం నిర్మించిన మెట్టు కుమార్ యాదవ్

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా చైతన్య నగర్ ఎస్సీ స్మశాన వాటికలో నూతన సౌకర్యాల ప్రారంభం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 3 :** పటాన్ చెరువులోని చైతన్య నగర్ కాలనీలో గల రాజ స్మశాన వాటికలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన సొంత నిధులతో నిర్మింపజేసిన స్నానాల గదులు, విడిది గృహాలను పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ చైతన్య నగర్ కాలనీలోని రాజ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించే కాలనీవాసులు, అంత్యక్రియలు అనంతరం స్నానాల చేయుట కొరకు సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సొంత నిధులతో స్నానాల గదులు మరియు విడిది గృహాల నిర్మాణం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ సంఘ సభ్యులు మాట్లాడుతూ శ్మశాన వాటికలో స్నానాల గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సమస్యను తెలుసున్న మెట్టు కుమార్ యాదవ్ వెంటనే స్పందించి తన సొంత నిధులతో స్నానాల గదులు వాటితో పాటు విడిది గృహాలను నిర్మించారని, తమ సమస్యను వారి సమస్యగా పరిగణించి తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రాజ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు బయగల్ల కృష్ణ, రుద్రారం శంకర్, లీడర్ రాములు, బిఎస్పి శంకర్, అడ్వకేట్ శ్రీరాములు, కొమరగూడెం వెంకటేష్ , బలవంత్ , భూపాల్, బొద్దుగారి విజయ్, అడ్వకేట్ మల్లేష్, బ్యాగరి శ్రీనివాస్ గారు, సుకన్య, కర్నె బాలు, బయగల్ల బలరాజ్ , ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సిహెచ్. సత్యనారాయణ, మెట్టు ఎల్లేష్ గారు,రవీంద్ర చారి, శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు



అంజిరెడ్డి, నిజామాబాద్ శ్రీను, కార్ రాజుగారు, గుండమొల్ల రాజు,అజ్మత్ అజ్జూ, మెట్టు కళ్యాణ్ యాదవ్,తిరుపతి రెడ్డి,అఫ్జల్ గారు,జయశ్రీ, అజ్మేరి బేగం, చంద్రకళ, అనురాధా , జ్యోతి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి. CPM డిమాండ్




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 03)**

ప్రభుత్వ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు,ఐటిఐ విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగ సమస్యలపై సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని జూవీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని అందులో భాగంగా జిల్లాలోని విద్యా సంస్థల సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని అన్నారు విద్యా సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికి విద్యార్థులకు యూనిఫార్మ్స్ వర్క్ బుక్స్ పంపిణీ చేయలేదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో నాన్ టీచింగ్ సమస్య అధికంగా ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు, క్రీడామైదానాలు లేకపోవడం, అదనపు గదుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. దశాబ్దం నుండి బాలసదనం భవనం ఇంకా నిర్మాణంలోనే కొనసాగుతుందన్నదని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. 2011లో జిల్లా కేంద్రంలో ఐటిఐ ప్రారంభమైందని నాడే నూతన భవన నిర్మాణానికి నాలుగు కోట్ల 19 లక్షలు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు భవన నిర్మాణం చేయలేదన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం, స్థానిక పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో విద్యా వ్యవస్థ వెనుకబడిందన్నారు.జిల్లా వ్యాప్తంగా సర్వేలో వచ్చిన సమస్యలపై నివేదిక తయారుచేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు మజ్జిగ ఆంజనేయులు, మహేష్,అంజి,రామాంజి పాల్గొన్నారు.

# ముత్తంగి సమగ్ర అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - రెండు కోట్ల 37 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 3 :** ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, అంతర్గత మురుగు నీటి కాలువలు, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముత్తంగి డివిజన్ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ నిర్దేశిత గడువుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్,



సందీప్, ఆబీద్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యే



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 3 :**

నందిపేట్ మండలంలోని వన్నెల్ కే గ్రామ మాజీ సర్పంచ్ అబ్బి గంగారాం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వన్నెల్ కే గ్రామంలోని అబ్బి గంగారాం ఇంటికి వెళ్లి పలకరించి, యోగక్షేమాలు తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్బి గంగారాం ఒక వ్యక్తి కాదని, సామూహిక శక్తి అని, కానీ పనులు చేసే వాడే నిజమైన లీడర్ అని, అనాధలకు అభాగ్యులకు బాసటగా నిలిచిన మంచి వ్యక్తిత్వమని, రాజకీయ దురంధరుడని ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ అభినందిస్తున్నామన్నారు. ఆరోగ్యం విషయంలో అధైర్య పడవద్దని, ఏ విషయంలోనైనా నీకు మేము అండగా ఉంటామని భగవంతుని ఆశీస్సులతో తొందరగా కోలుకొని తిరిగి రాజకీయాల్లోకి మాతో పాటు కలిసి నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అబ్బి గంగారాం మాట్లాడుతూ నా ఆరోగ్య పరిస్థితి గురించి చింతిస్తున్నానని, స్వయాన మా ఇంటికి వచ్చి నా యోగక్షేమాలు తెలుసుకొని, ధైర్యం చెప్పి బ్రతకాలని ఆశ కల్పించిన మీకు శతకోటి వందనాలన్నారు. ఎంపీ అరవింద్ ధర్మపురి,ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లింగాల గ్రామం నుంచే భూ సర్వేకు శ్రీకారం ప్రజల సహకారంతో పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలి

### శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి / రేగొండ మీడియా టుడే జూలై 3**

రేగొండ మండలం లింగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ భూ సర్వే అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రేగొండ మండలంలో మొట్టమొదటగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లింగాల గ్రామంలోనే జరిగిందని, ఇప్పుడు భూ సర్వే కార్యక్రమానికి కూడా లింగాలనే ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు. ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భూ సర్వే కార్యక్రమంలో గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చి సర్వేను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ఉన్న కొడవటంచ గ్రామ దేవాలయాన్ని మరో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 20 లక్షల వ్యయంతో OP బ్లాక్ బిల్డింగ్ నిర్మాణానికి కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యేలి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 03)**



గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 20 లక్షల వ్యయంతో ఌా బిల్డింగ్ నిర్మాణం చేపట్టే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. 20 లక్షల వ్యయంతో ఌా బ్లాక్ బిల్డింగ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేకి డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ గట్టు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యము చికిత్సను అందించాలని సూచించారు. త్వరగా బిల్డింగ్ నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు విజయ్ కుమార్ రాజారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి రామకృష్ణారెడ్డి గద్వాల తిమ్మప్ప,మోహన్ గౌడ్, హనుమంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి సంతోష్, కృష్ణ, గోవిందు, రంగన్న, వైద్యులు వైద్య సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

**ములుగు జిల్లా జూలై03(మీడియా టుడే)**



సిఎంఆర్ నిల్వ కేంద్రాలకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ నేత్ర ప్రకాష్, సంబంధిత అధికారులతో ధాన్యం నిల్వ కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత ప్రమాణాల ప్రకారం సిఎంఆర్ ను నిల్వ కేంద్రాలకు తరలించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వ, రవాణా, మిల్లింగ్ ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ధాన్యం సి ఎం ఆర్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, డి ఎం కృష్ణవేణి, డిటి సి యస్ విజయ్ కుమార్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో చెరువుల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలి

### ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలేందర్

**మీడియా టుడే న్యూస్ రిపోర్టర్. సట్టా రాజశేఖర్ 3 జులై 2026**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో చెరువులు, కుంటలు తీవ్రంగా ఆక్రమణకు గురవుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని గొల్లపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోమల్ల జలేందర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అనేక ముదిరాజ్, బెస్త కుటుంబాలు ఈ చెరువులపైనే ఆధారపడి మత్స్యకార వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. రోజురోజుకూ చెరువులు కబ్జాకు గురవుతుండటంతో ఈ కులాల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే చెరువులు, కుంటల వద్ద ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నిర్వహించి చెరువుల హద్దులను నిర్ణయించాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుని మత్స్యకారుల ఉపాధిని కాపాడాలని అధికారులను కోరారు

# గోదావరిఖని చౌరస్తాలో నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జులై 03(మీడియా టుడే)**



గోదావరిఖని చౌరస్తాలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం కాంప్లెక్స్‌లోని వివిధ దుకాణాలను పరిశీలించి, యజమానులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... గోదావరిఖనిలో వాణిజ్య రంగం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరమన్నారు. ఇటువంటి నూతన వ్యాపార సముదాయాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాపారులు నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. రామగుండం నియోజకవర్గంలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యూపీఎస్సీ ,సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

## అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూలై03(మీడియా టుడే)**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2027 కు సంబంధించిన సి సాట్ ఉచిత శిక్షణ కార్యక్రమం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల చివరి తేదీ 12 జూలై 2026 అని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న వరంగల్‌లోని సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు.ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేసి, హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.కావున జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసంstudycircle.co.in వెబ్సైట్ ను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కొమురయ్య, ఏవో అల్లం రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ పురస్కాలకు అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్ల ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి (జూలై 03 )**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం వేసే పద్మ అవార్డులు– 2027 ( పద్మ విభూషణ్,పద్మ భూషణ్,పద్మ శ్రీ) అర్హులైన వారి నుండి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి,సమాజానికి విశిష్ట సేవలు అందించిన అసాధారణ ప్రతిభావంతులను పద్మ అవార్డులకు సిఫారసు చేయాలని భారత ప్రభుత్వం కోరుతున్నట్లు తెలిపారు గుర్తింపు పొందని ప్రతిభావంతులు ,గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో సేవలంది స్తున్న వారు, మహిళా సాధికారత, బాలల సంక్షేమం ,సామాజిక సేవ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా కళలు సాహిత్యం,విద్య,క్రీడలు,వైద్యం, సామాజిక సేవ,సైన్స్, ఇంజినీరింగ్,పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్ వాణిజ్యం,పరిశ్రమలు మొదలైన రంగాల్లో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. 2027 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ htps://awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు.నామినేషన్లను 15 జూలై,2026 లోగా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో,పూర్తి వివరాలతో పాటు విశిష్ట సేవలు సామాజిక సేవలు వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు.ఆన్‌లైన్‌లోనామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https:// awards.gov.in పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని,అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్‌సైట్: https:// padmaawards .gov.in లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన వ్యక్తులు లేదా వారి పేర్లను సిఫారసు చేయదలచిన వారు,పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను 2026 జూలై 15లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపార

# మహిళా సంక్షేమం, సాధికారతకు కేంద్రం పెద్దపీట

## -బండి సంజయ్ - మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం : -డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 03 :**

మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని మహిళా ప్రాంగణంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కేంద్రం పాటుపడుతోందని, ఉజ్వల పథకంలో భాగంగా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. త్వరలో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు తీసుకు వస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా మహిళలకు విడుతల వారీగా ఆటోలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. గూడ్స్ ఆటోలు మన కరీంనగర్ లో మాత్రమే నడుస్తున్నాయని, వీటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయన్నారు. అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని, అయితే గత పాలకులు మాత్రం ఇందుకు భిన్నంగా పని చేశారని, గత పాలకులకు మహిళలను ప్రోత్సహించాలన్న సోయి లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు కొని ఇవ్వడమే కాకుండా పదో తరగతి చదివిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టిన విషయాన్ని బండి సంజయ్ కుమార్ గుర్తు చేశారు.

**మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం : డాక్టర్ కవ్వంపల్లి**

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేలా మహిళలను తీర్చిదద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. మహిళా సంఘాలకు



రూ.10లక్షల రుణంతో పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మహిళల్లో కష్టపడే తత్వం మెండుగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలతో వారు సత్ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు,కార్యక్రమాలన్నీ మహిళా ప్రాంగణం ద్వారా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మహిళలను బలోపేతం చేసేలా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న సహాయం, చేస్తున్న కృషి ఎంతో గొప్పదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

# మంథని పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీఈవో శారద

## విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు



**మంథని, జూలై 03 (మీడియా టుడే):**

పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద, విద్యా పర్యవేక్షణ అధికారి డా. పి.ఎం. షేక్ మంథని మండలంలోని గౌతమీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును పరిశీలించారు. మొదట గౌతమీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం అమలు, బోధన--అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులకు అక్కడికక్కడే అభ్యాస పరీక్ష నిర్వహించి వారి నేర్చుకునే స్థాయిని అంచనా వేశారు. అనంతరం బాలవాటిక విభాగాన్ని సందర్శించి చిన్నారుల అభ్యాస వాతావరణం, నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు ప్రాథమిక విద్యా లక్ష్యాల సాధనకు అవసరమైన సూచనలు చేశారు. తదుపరి మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభ్యాసాభివృద్ధి కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన--అభ్యసన ప్రక్రియను వీక్షించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస పురోగతిని తెలుసుకున్నారు. అక్కడికక్కడే అభ్యాస పరీక్ష నిర్వహించి ఫలితాలను సమీక్షించారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల అభ్యాస ఫలితాల పెంపు, అభ్యాసాభివృద్ధి కార్యక్రమం సమర్థవంతమైన అమలు, తరగతి గది బోధనలో నాణ్యత పెంపు, నిరంతర మూల్యాంకనం వంటి అంశాలపై చర్చించి పలు మార్గదర్శకాలు అందించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రణాళికాబద్ధంగా పనిచేసి విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మరింత మెరుగుపరచాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి శారద, విద్యా పర్యవేక్షణ అధికారి డా. పి.ఎం. షేక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నేతలు బహిరంగ చర్చకు పారిపోవడం సిగ్గుచేటు

## ఎంపీ డాక్టర్ మల్లురవి

**మీడియా టుడే అచ్చంపేట (జులై 3):**

మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు స్థానిక ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో భారీగా అప్పులు జరిగాయని, తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారని తెలంగాణ అప్పులు, ఆర్థిక పరిస్థితిపై బహిరంగ చర్చకు రమ్మంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌పై బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గడం సిగ్గుచేటని అసమర్థ టిఆర్ఎస్ నేతలు బహిరంగ చర్చకు సిద్ధం లేకుండా సమర్థ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా అప్పులు జరిగాయని, వాటి వివరాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారని గుర్తుచేశారు. తాను వెల్లడించిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని మంత్రి ప్రకటించినప్పటికీ, బీఆర్ఎస్ నేతలు చర్చకు ముందుకు రాకుండా కేవలం ఆరోపణలకే పరిమితం కావడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఆధారాలు, వాస్తవాలతో చర్చించాల్సిన సమయంలో బహిరంగ చర్చకు దూరంగా ఉండి నిరాధార ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ నాయకుల అసమర్థతకు



నిదర్శనమని విమర్శించారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచే ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, లేకపోతే ప్రజలు తగిన తీర్పు ఇస్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వంకేశ్వరం నిరంజన్ పాల్గొన్నారు.

# కేటీపీపి లో 12 రోజులుగా నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన పట్టించుకోని యజమాన్యం

## జెన్కో యాజమాన్యం విద్యుత్‌ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి,

## వైటీపీఎస్ ప్రైవేటీకరణ టెండర్ రద్దు చేయాలి టిజి పిఈ జే ఎస్ సి డిమాండ్,

### 12 రోజులుగా నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన,




**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 3**

గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ లో వైటీపీఎస్‌లోని సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ విభాగాల నిర్వహణను మూడు సంవత్సరాల కాలానికి రూ.255 కోట్ల వ్యయంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీ టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనలో భాగంగా శుక్రవారం నాటికి 12వ రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన వ్యక్తం చేశారు.కేటీపీపీ ప్రధాన గేటు ముందు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్లా కార్డ్స్ పట్టుకొని స్లోగన్ ఇచ్చుకుంటు ప్రభుత్వానికి జెన్కో యాజమాన్యానికి శాంతి యుతంగా నిరసనలు తెలిపారు. వైటీపీఎస్ ప్రైవేటీకరణ టెండర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని. లేదంటే ఉద్యమానికి సమాయత్త మవుతామని తెలంగాణ పవర్ ఇంజనీర్స్ జేఏసీ స్పష్టం చేసిందని నిన్న జరిగిన హైదరాబాద్ ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన సెంట్రల్ జే ఏ సి సమావేశంలో. ట్రాన్స్ కో, జెన్కో, ఎస్పీ డీసీ ఎ ల్, ఎన్పి డిసి ఏల్, నాలుగు మూలాల నుంచి పెద్ద ఎత్తున యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జే ఏ సి చైర్మెన్ సాయి బాబు మాట్లాడుతూ. విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యాలకు జూన్ 18న వినతిపత్రం ఇచ్చి 30 వ తేదీ లోపు చర్చించాలని కోరగా ఎలాంటి స్పందనా రాలేదన్నారు. జెన్కో ను ప్రైవేటు పరం చేయొద్దని కోరుతూ ఈ నెల మూడు నుంచి 7 వ తేదీ వరకు ట్రాన్స్ కో,జెన్కో, డిస్కాం ల, వద్ద నల్లా బ్యాడ్జిలు ధరించి నిరసనలు. 3 నుంచి 6 వరకు జెన్కో లో గేటు మీటింగులు, 7న చలో వై టి పీఎస్ కు తెలంగాణలో ఉన్న అన్ని విద్యుత్ సంస్థల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ప్రభుత్వం లేక యాజమాన్యం ప్రైవేటి కరణ టెండర్లను రద్దు చేయకుంటే, 14వ తారీకు విద్యుత్ సౌధ ముట్టడి ఉండబోతుందని సెంట్రల్ జే ఏ సి నాయకులు తెలిపారని.టి జీ పి ఈ జే ఏ సి నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగ సంఘాలు, వివిధ యూనియన్‌లు, కెమిస్టుల సంఘం, డిప్లొమా ఉద్యోగుల సంఘాలు, ఇతర ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా టీజీపీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ, వైటీపీఎస్‌ను ప్రైవేటీకరించే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మూడు సంవత్సరాల కాలానికి రూ.255 కోట్లతో పిలిచిన టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు, ప్రజా రంగ పరిరక్షణ కోసం, ఈ ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం, విద్యుత్ ఉత్పత్తి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను గౌరవించి విద్యుత్ సంస్థ లను కాపాడి టెండర్‌ను రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత విస్తృతం చేస్తామని మేము ఏ ప్రభుత్వాలకు విద్యుత్ ఉత్పాదక సంస్థ యాజమాన్యాలకు వెతిరేకం కాదని మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం



**మంథని జూలై 03 (మీడియా టుడే):**

మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు "అన్న - అక్క మెంటల్ షిప్" ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. భవిష్యత్తు అంతా ఏఐపై ఆధారపడి ఉందని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వినియోగించుకొని భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందిం చుకోవాలన్నారు. కళాశాల నోడల్ ఫ్యాకల్టీ మెంబర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులను ఇంటర్న్ గా పాఠశాలకు కేటాయించబడి వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రోజుకు రెండు గంటల చొప్పున మొత్తం 15 రోజులకు 30 గంటల ఏఐ, డిజిటల్ లెర్నింగ్, కోడింగ్, పైతాన్, మిషన్ లర్నింగ్ వంటి పాఠాల బోధన ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాల పెంపునకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొమురయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాలకు కేటాయించబడిన ఇంటర్న్ (విద్యార్థులు) శరత్, భవాని సాత్విక్, సాయి, హరీష్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండా పురం లో హక రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన ఎంపీ డికె.అరుణమ్మ

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధిలిజి నాగరాజు (జూలై 03)**




గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండలం కొండ పురం గ్రామంలో హక రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన మహబూ బ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ ముందుగా ఎంపీ డికె. అరుణమ్మని శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూ రైతులకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేందుకు రైతు సేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హక రైతు సేవా కేంద్రాలను వినియోగించుకొని వ్యవసాయ సేవలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, ఉప సర్పంచ్ బీమ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ, దేవేందర్ రెడ్డి,రఘు గౌడ్, తిమ్మప్ప, సూర్యకాంతరెడ్డి,మంగ్లీ వీరేశ్,హనుమంతు,రంగ రెడ్డి,కొండా పురం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ మహిళ సంఘం భవనం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**మీడియా టుడే అచ్చంపేట (జులై 3):**



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామంలో నూతన గ్రామ మహిళా సంఘం భవనం నిర్మాణానికి శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో మహిళా సంఘం భవనాలు 30 లక్షల నిధులతో నిర్మించాలనే ఉద్దేశంతో వీటిని నిర్మాణాలు యుద్ధ ప్రతిపాదనగా కొనసాగుతున్నాయని. ఈ భవనాలు మహిళా సమావేశాలకు, ఆర్థిక లావాదేవీలకు, నైపుణ అభివృద్ధికి,స్వయం ఉపాధి శిక్షణకు మరియు సంక్షేమ పథకాలు శాశ్వత వేదికలుగా ఉపయోగపడతాయని. ఈ భవనాల ద్వారా మహిళలకు ఈ క్రింది సదుపాయాలుగా ఉపయోగపడేందుకు కుట్టు మిషన్ కార్యక్రమం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఒకే చోట నిర్మించుకోవడానికి ఈ గ్రామ మహిళ సంఘాల భవనాలకు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మహిళా ఆర్థిక లావాదేవీలు బ్యాంకు లింకేజీలు మరియు ఇతర రుణాలపై చర్చించడానికి ఈ మహిళా గ్రామ సంఘాలు భవనాలు ప్రత్యేకంగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ భవనము త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో, వివిధ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో ఘనంగా "గణిత శాస్త్ర భావనలు - సాంకేతికతలు" కార్యశాల

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
**మీడియా టుడే , జూలై 03**




కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ లో గణిత శాస్త్ర విభాగఆధ్వర్యంలో ఈరోజు "కాన్సెప్ట్స్ అండ్ టెక్నిక్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్" (జశీఅషవజ్ఞ్ం ఖఅ ఎవఎష్ట్రఅఱనబవం శీట మీఫ్ట్రవమ్ఖఅఎం) అనే అంశంపై ఒక రోజు కార్యాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యా సాధికారత కార్యక్రమం, 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేయగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. రమాకాంత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా గణిత శాస్త్రంలో వస్తున్న సరికొత్త మార్పులను, సాంకేతికతలను అధ్యాపకులు, విద్యార్థులు అందుపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఓఎస్డి టు వి సి డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, గణితం కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని, అది నిత్యజీవితంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌నకు కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. ప్రసాద్ కార్యక్రమ ఉద్దేశాలను వివరిస్తూ కార్యశాల ఉద్దేషాలు నెరవేరాయన్నారు. కో-కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. రవి కుమార్ వందన సమర్పణ చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతకాని ముద్దు బిడ్డ సల్లూరి సతీష్ కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఎన్నిక

**నూతనంగా నియమితులైన సల్లూరి సతీష్ కి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**మంత్రి సీతక్క చేతుల మీదగా ఆర్డర్ కాపీ అందజేత**

**నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు**

**ములుగు జిల్లా వాజేడు మండలం జూలై3(మీడియా టుడే):**



ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సల్లూరి సతీష్ ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారు అనంతరం సీతక్క చేతుల మీదగా ఆర్డర్ కాపీ అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సల్లూరి సతీష్ నిరంతరం కృషి చేశారు ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారుఈ సందర్భంగా ములుగు జిల్లా నూతన ఎస్సీ సెల్ కార్యదర్శి సల్లూరి సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జిల్లా నాయకత్వానికి,మండల నాయకులకు ,కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో కీలక పాత్ర వహిస్తున్నందుకు గాను నాకు జిల్లా స్థాయిలో గుర్తింపు ఇచ్చి ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారుప్రజల విశ్వాసాన్ని సంపాదించి,ప్రజల ఆశీస్సులతో ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి విశేష కృషి చేస్తానని ప్రజా సేవా చేస్తూ మానవ దృక్పథంతో,నీతి నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తానని అన్నారు

## కుంభి గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**బైంసా జూలై 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



కుంభి గ్రామాన్ని ఎంపీడీవో నీరజ్ కుమార్ శుక్రవారం సందర్శించి గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్లు, కాలువలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు తదితర పనులను తనిఖీ చేసి గ్రామ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సర్పంచ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ వార్డ్ మెంబర్లు ,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలి

**-ప్రజలకు,పార్టీశ్రేణులకు కూన, కవ్వంపల్లి పిలుపు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
**మీడియా టుడే , జూలై 03 :**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ కూన శ్రీశైలం గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శుక్రవారం చేపట్టిన సర్ ఓటరు నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని సర్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాకుండా పలువురికి ఓటరు నమోదు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగస్ ఓటర్ల పేరిట అర్హులైన వారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకాండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకూ నిరంతరం జాగరూకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వారిని నమోదు కాకుండా చూడటంతోపాటు అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురికాకుండా చూడటం కూడా మనకు అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, లక్ష్మణ్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్. కొండల్ రావు, మార్క నర్సయ్య, ఎలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

**పర్లపల్లిలో...**

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో రాగినేని మల్లయ్య - రాధ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూసొంతింటిలో కొత్త జీవితం ప్రారంభించాలన్నారు.

**మొగిలిపాలెంలో**

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి నూతనంగా తలపెట్టిన గృహ నిర్మాణ పనులకు శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్. కొండల్ రావు, డాక్టర్ లక్ష్మణ్, జె.లింగయ్య, ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, ఎల్క రాజు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో.**

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లోని సాయిరాం గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన పొలంపల్లి గ్రామానికి చెందిన నూనె మానస- శ్రీనివాస్ వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అందజేశారు.

# విద్య పేరుతో బెదిరింపులు, వసూళ్ల రాజకీయాలు మానుకోవాలి

**పాఠశాలల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు:ట్రస్మా**



**జగదేవ్ పూర్ :జూలై03,(మీడియా టుడే)**

విద్యార్థి సంఘాల పేరుతో ప్రైవేట్ పాఠశాలలపై ఒత్తిళ్లు తీసుకురావడం, వసూళ్లకు పాల్పడడం, విద్యా సంస్థల్లోకి ప్రవేశించి విద్యార్థులు, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, రాష్ట్ర ట్రెజరర్ రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు.

**పాఠశాలల్లో అల్లర్లు సృష్టించడం సరికాదు**

శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గురువారం మండల కేంద్రంలోని ది మాస్టర్ మైండ్ పాఠశాలకు ఏబీవీపీ పేరుతో వచ్చిన కొందరు వ్యక్తులు సమావేశాల పేరుతో డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం నిరాకరించడంతో అసభ్య పదజాలంతో దూషిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులను భయాందోళనలకు గురిచేసే విధంగా ప్రవర్తించారని పేర్కొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు**

విద్యా సంస్థలు రాజకీయాలు లేదా వసూళ్లకు వేదికలు కాదని, ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల మధ్య ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల్లోకి గుంపులుగా వెళ్లి అసభ్యంగా ప్రవర్తించడం సమాజానికి తప్పుడు సంకేతాలు పంపినట్లేనని విమర్శించారు.

**పోలీసులకు, డీజీపీకి ఫిర్యాదు**

ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్ర డీజీపీకి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టపరంగా, సంఘపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**విద్యాభివృద్ధికి సహకరించాలి**

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయానికి సంబంధించి హైకోర్టు నుంచి స్టే పొందామని, జీవో ఎంఎస్ నెం.91 ప్రకారం ఎమ్మార్పీ కంటే తక్కువ ధరలకు విద్యార్థులకు పుస్తకాలు అందించవచ్చని తెలిపారు. విద్యార్థి సంఘాలు వసూళ్ల రాజకీయాలకు దూరంగా ఉండి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గజ్వేల్ ట్రస్మా అధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి సంతోష్, జిల్లా కార్యదర్శి ఇన్నా రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, జగదేవపూర్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామస్వామి, ప్రభాకర్ రెడ్డి, దయాకర్, ప్రేమ్, అంబాదాస్, రావుఫ్ ఖాన్, మోహన్, సత్యం, శ్రీకాంత్, మధుబాబు, ప్రకాష్, మణికంఠ, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ అక్రమాలపై "రెరా" కన్నెర్ర

**-38.63 లక్షల రూపాయల జరిమానా**

**-విలేకరుల సమావేశంలో ఆర్.టి.ఐ కార్యకర్త రాము వెల్లడి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రజల సొంత ఇంటి కలను ఆసరా చేసుకుని,అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వెంచర్లపై అధికారులు కొరడా ఝులిపించారని, ఖమ్మం ప్రజలను మోసం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘనకు పాల్పడిన ఇండో ఖతార్ యాజమాన్యానికి రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) భారీ జరిమానా విధించిందని ఆర్.టి.ఐ కార్యకర్త ఎన్ .రాము తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధర్మస్థలి, క్షేత్ర- 1, క్షేత్ర- 2, ధరణీ, ప్రణామం వంటి రియల్ ఎస్టేట్ వెంచర్లు రెరా నిబంధనలను పాటించలేదని, తను ఆర్టిఐ ద్వారా ఫిర్యాదు చేయగా వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ యాజమాన్యం తప్పుడు విధానాలు అవలంబించడంతో రేర సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. ఇండో ఖతార్ మోసపూరితంగావ్యవహరించడంతో యాజమాన్యానికి 38.63 లక్షల రూపాయల అపరాధ రుసుం విధించి నెల రోజుల్లోగా చెల్లించాలని రెరా ఆదేశాలు జారీ చేసినట్లు రాము తెలిపారు. రెరా అనుమతులు పొందకుండా మార్కెటింగ్ చేయడం... మోసపూరిత ప్రకటనలు... అక్రమ అమ్మకాలు చేయడం పట్ల రేరా అభ్యంతరం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలో ఒక రియల్ ఎస్టేట్ యాజమాన్యానికి ఇంత భారీ మొత్తంలో అపరాధ రుసుం వేయడం ఇదే ప్రథమం అన్నారు. యాజమాన్య అక్రమాలపై గతంలో రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆర్టీఐ సభ్యులు ఎన్ .రాము పేర్కొన్నారు. కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామ పరిధిలో . కాలువ ఆక్రమణకు గురి అయిందని రెవిన్యూ అధికారులు




నిర్ధారించినా... స్వాధీనం చేసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రెవిన్యూ యంత్రాంగం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అక్రమాలను నిరోధించాలని విజ్ఞప్తి చేశారు.

# సీ.ఎంని విమర్శించే స్థాయి రాకేష్ రెడ్డికి లేదు



**నిజామాబాదు జులై 3 (మీడియా టుడే ప్రతినిధి):**

ఈ రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి రాకేష్ రెడ్డికి లేదు. జాతీయ బీజేపీ అధ్యక్షుడు తెలంగాణకు వచ్చి ముఖ్యమంత్రి పై తప్పుగా మాట్లాడితే మా ముఖ్యమంత్రి దానికి స్పందించారు. దానిపై నువ్వు ముఖ్యమంత్రి ని విమర్శించడం సరికాదు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని రాజీనామా చేసి ఎన్నికలకు రమ్మని సవాల్ విసిరావు కదా నువ్వు ఆర్మూర్ నియోజకవర్గంలో రాజీనామా చేయు నీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి నిన్ను చిత్తుచిత్తుగా ఓడిస్తాము. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ మున్సిపాలిటీ కైవసం చేసుకోలేని నువ్వు కేవలం 5 వార్డు లు గెలిచి ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్ ని రాజీనామా చేయమని మాట్లాడుతున్నావా. నీపై పోటీకి మహేష్కుమార్ గౌడ్ కాదు జిల్లా నాయకులం మేం సరిపోతాం, మహేష్ కుమార్ గౌడ్ , సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో అన్ని మున్సిపల్ సీట్లను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకుంది. ఈ జిల్లాలో మూడు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజీ ,అగ్రికల్చర్ కాలేజీ మేము తీసుకు వచ్చిశీది,ల్లా అభివృద్ధిపై రాకేష్ రెడ్డి సిద్ధంగా ఉండాలని సవాల్ చేస్తున్నాము,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ తో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే యువకులు రోడ్లపైకి వచ్చి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తుంటే దానిపైన ఏ రోజన్న రాకేష్ రెడ్డి నువ్వు మాట్లాడావా.?పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతుంటే వాటిపైన ఏరోజైనా స్పందించావా..? నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎన్నికల్లో వాగ్దానం చేశాడు మరి ఇప్పుడు వాటిని విస్మరించడం జరిగింది, దానిపై ఎందుకు రాకేష్ రెడ్డి మాట్లాడడం లేదు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి యొక్క రాజకీయం. మోడీ ని అడగడానికి వెళ్దాం మీతో పాటు మేము వస్తాము అని ఆయన అన్నారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తాతల కాలం నుండి కొన్ని వేల ఎకరాలు ఉన్నాయని వారు ఎంతో మందికి దానధర్మాలు చేస్తున్నారని ఇటీవల భీంగల్ లో స్కూల్ నిర్మాణానికి 11 ఎకరాల భూమిని ఇచ్చిన గొప్ప వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయనను విమర్శించే స్థాయి మీకు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల 8 నెలల కాలంలో అదిలాబాదులో ఎయిర్ పోర్టు తీసుకువచ్చాము ,వడ్లు మక్కలు 100% కొన్నాం. సుమారు జిల్లాలు 2000 కోట్లు ఇప్పటి వరకు చెల్లించాం ,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాము,500 కి వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాముమహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగింది .పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాము,రైతులకు రైతుబంధు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వీటన్నింటినీ చేస్తుంటే ఓర్వలేక రాకేష్ రెడ్డి కేవలం ఆయన ఉనికిని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి పై మహేష్ కుమార్ గౌడ్ పై సుదర్శన్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తున్నారు. మరొకసారి మా కాంగ్రెస్ నాయకులపై అణిచిత వాక్యాలు చేస్తే మిమ్మల్ని రోడ్లపైకి ఊరికించి కొడతామని నగేష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్, డిసిసి కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్, నూడ చైర్మన్ కేశ వేణు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మాజీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవస్తలం,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్,జిల్లా యూత్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,ఎస్ టీజిల్లా అధ్యక్షులు యాదగిరి,జిల్లా కార్యదర్శులు గణేష్,సుభాష్,పుప్పాల రవి,వినోద్, డైరెక్టర్ రఘు,బంటు బలరాం , తదితరులు పాల్గొన్నారు

## హిప్నెల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**తానూర్ జులై 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి: హిప్నెల్లి**



గ్రామంలో శుక్రవారం "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమాన్ని సర్పంచ్ గంగసాగర శివరామ్ పంచాయతీ కార్యదర్శి అజీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టి, నిల్వ నీరు ఉన్న ప్రదేశాలను పరిశీలించి దోమల నివారణ చర్యలు చేపట్టారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించాలంటే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు.ప్రజలు గ్రామ పరిశుభ్రతకు సహకరించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ -ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలనే దానిపై అవగాహన సదస్సు.

**భైంసా జులై 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా ఎలా నింపాలనే అంశంపై భైంసా పట్టణం గణేష్ నగర్ లోని మున్నూరు కాపు సంఘంలో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), సూపర్‌వైజర్లు,మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తోటరము కలసి ఫారాలు ఎలా నింపాలీ అవసరమైన వివరాల నమోదు, జత చేయాల్సిన పత్రాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమానికి భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించారు.అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పూర్తిగా ఖచ్చితంగా ఉండేందుకు ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే సందర్భంగా ఓటర్ల నుంచి సరైన సమాచారం సేకరించి, ఎన్యూమరేషన్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. సందేహాలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి, ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోటరాము వాట్సాప్ లో పాల్గొన్నారు.

## మెండోర పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి

**-పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి**

**-ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 3 :**



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మెండోర పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెండోర పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి, ఆ గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో నిర్మల్, మెట్ పల్లి ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని యువత డ్రగ్స్ బారిన పడకుండా అనునిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మరియు అన్ని గ్రామాలలో ప్రజలను డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యవంతులను చేయాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24x7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ రూరల్ సీఐ. జి. జాన్ రెడ్డి , మెండోర ఎస్సై జె. సుహాసిని సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గద్వాల జిల్లా కోర్టు పట్టణ పరిసర ప్రాంతంలో ఉండాలి

### అరుణమ్మతో న్యాయవాదుల సంఘం

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 03)**



గద్వాల జిల్లా కోర్టు నిర్మాణం అనంతపురం గుట్ట వద్ద కాకుండా గద్వాల సమీపంలో జరిగేలా చూడాలని గద్వాల న్యాయవాదుల సంఘం మరోసారి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణను కోరింది. సంఘం అధ్యక్షుడు జి. సుధాకర్ నాయకత్వంలోని బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం గద్వాలలోని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డి.కె. అరుణ మాట్లాడుతూ, విస్తృత ప్రజాభిప్రాయం మేరకే తాను అనంతపురం గుట్ట వద్ద జిల్లా కోర్టు నిర్మాణాన్ని సమర్థించడం లేదన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, వ్యాజ్యదారులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గద్వాల పట్టణానికి సమీపంలోనే జిల్లా కోర్టు నిర్మాణం జరగాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ విషయంలో తన వంతు సహకారం తప్పకుండా ఉంటుందని డి.కె. అరుణ న్యాయవాదుల సంఘానికి హామీ ఇచ్చారు.

# భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 3**

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా , రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని,18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భూముల రీ సర్వే ప్రక్రియలో తాసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్య రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకుల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ర్రావీ) భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు.వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూగతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సేవలు, మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు. భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామసభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రి సర్వే ప్రక్రియ చేపట్టి నిజమైన భూలబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ,డి కిషన్ ను ఆదేశించారు.అనంతరం సాదాబైనామ, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ మరియు భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ .ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతుందని, కమిషనర్ ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవు

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**భూపాలపల్లి/ మీడియా టుడే జులై 3**

భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూరాష్ట్రానికి స్పష్టమైన విజన్, దీర్ఘకాలిక ప్రణాళిక, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ దిశ కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అదేవిధంగా జిల్లాలో కూడా ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి మొదలుకొని కింది స్థాయి వరకు ఒకటే పని. అసత్య ప్రచారాలతోటి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు తప్ప. వాస్తవాలకు దగ్గరకు పరిపాలన చేయాలనేట్టువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్టు కనబడడం లేదు. అందులో భాగంగా రాష్ట్రంలో జరిగినటువంటి అప్పు కేంద్ర ప్రభుత్వం యొక్క కమిటీ కాగ్ నీవేదికలో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అప్పు విషయాలు పార్లమెంటులో ఈనాటి కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతున్నటు వంటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చుకోవడం కోసం గత ప్రభుత్వం అప్పులు చేసింది మేము ఆపు తీర్చడానికి సమయం సరిపోతుంది అని తప్పించుకోవడానికి దృశప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగానే మొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేను అవసరమైతే తెలంగాణ భవనానికి వస్తా చర్చకు సిద్ధమా అని చెప్పడం జరిగింది. నిన్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ భవనానికి చర్చలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు. మళ్లీ మాట మార్చి వేదిక గన్పార్క్ వద్దకు రండి అక్కడ చర్చిద్దాం అని చెప్పి అక్కడికి చేరుకునేటటువంటి మా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుని టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ ప్రభుత్వానికి చాతకాక ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలతో బయటపడాలని చూస్తా ఉన్నది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, రైతులు, యువత,మహిళలు, ఉద్యోగులు, పేద మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం గది వద్ద మనుషుల అవయవాలను కుక్కలు పీక్కు తింటున్నాయి. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా..? ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు, ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కళ్ళు కనబడటం లేదా..?, అధికారులు వారు ఏం చేస్తున్నారు..?రాష్ట్రంలో 'రైతు భరోసా' పథకం ఊసే లేదని, పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస పర్యవేక్షణ లేదు. ప్రజల ప్రాణాలన్నా, మరణించిన వారి దేహాలన్నా ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు.స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ఆసుపత్రి సౌకర్యాలపై, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు.ప్రజలకు అధిక ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆనాడు ఢిల్లీలోని కేంద్రమంత్రి నితిన్ ఘట్కారి ని తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి వారిని కలిసి భూపాలపల్లి పట్టణంలో ఉన్నటువంటి



ట్రాఫిక్ సమస్యను వివరించి బైపాస్ రోడ్డు మంజూరు చేయించడం జరిగింది.బైపాస్ రోడ్డు యొక్క స్థల సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది.ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ గెలవడంతో బైపాస్ రోడ్డు యొక్క పనులునిలిచిపోయాయి.భూపాలపల్లి పట్టణంలో అభివృద్ధి మొత్తం మంజూరునగర్ నుండి చెల్పూర్ వైపు వేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగింది.దానికి నిధులు సరిపోకపోవడంతో ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి.నేటి నియోజకవర్గం ప్రజా ప్రతినిధి ఆ బిల్డింగ్ నిరుపయోగంగా ఉన్నది అక్కడ మార్కెట్ అవసరం లేదు అక్కడ ఇంకా వేరే ఏదైనా యాక్టివిటీ కొరకు ఉపయోగిద్దాం అని మాటలు మాట్లాడడం ఆశ్చర్యకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ -వనమహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలి**

**-పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.**

**-వనమహోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని పిలుపు**

**భావితరాల కోసం మొక్కలు నాటి, సంరక్షిస్తూ వాతావరణ మార్పులకు శాశ్వత పరిష్కారం.**

**సత్తుపల్లి జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించి వనమహోత్సవ భారీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు.శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో విద్యార్థులు, యువత, ప్రజలతో జేవీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ సభలో నిర్వహించిన కార్యమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంబించారు. ముందుగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జానపద కళాకారుల ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూఇంత భారీ స్థాయిలో, ఉత్సాహభరితంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఉత్సాహం కలిగించిందని, ప్రజల భాగస్వామ్యం కలిగిన కార్యక్రమాన్ని చూస్తున్నానని సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, అది ఒక పండుగగా, సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. దీపావళి, దసరా, సంక్రాంతి వంటి పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో, అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా పండుగలా నిర్వహించా లని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడు మొక్కలు నాటుతున్న దృశ్యాన్ని చూసి, తన కోసం కాకుండా భావితరాల కోసం మొక్కలు నాటుతున్నానన్న ఆ వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, యూరప్‌లోని జర్మనీ వంటి దేశాల్లో కూడా తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా రహదారులు దెబ్బతినడం, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం, విచ్చలవిడిగా వనరులను వినియోగించడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.చెట్లు, పక్షులు, నేల, నీటి వనరులు, జీవ వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా మాత్రమే భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే ముఖ్యమని అన్నారు. వనమహోత్సవం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ రోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన ఆస్తి అని, ప్రకృతిని కాపాడితేనే ప్రకృతిమనలను కాపాడుతుందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమ. వుతుందని ఎమ్మెల్యే అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ముందంజలో ఉందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ భాద్యులు మట్టా దయనంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శనివారం, జూలై 4, 2026

## ప్రశాంతిలి హిల్స్ డివిజన్ 58లో ప్రశాంతి హిల్స్ కాలనిలో నివసిస్తున్న జన శివానంద్

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )

జూలై 3 న్యూస్,



గత కొద్దీ నెలలలుగా అనారోగ్యం తో బాధ పడుతున్నరు వారి కుమారుడు ఫ్రాజజ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ని సంప్రదించి విషయాన్నీ తెలియపరిచారు వెంటనే స్పందించన గోపాల్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జిలిజుఇ మీూా లిఖూ= కిచన్న గారి లక్ష్మారెడ్డి గారికి వివరించారు జవీ రిలీఫ్ ఫండ్ ద్వారా =ం 60000 నేడు అందించారు చీూజు : ఎవరికీ ఏ ఆపదవచ్చిన ఎవరికైనా ఏ పనిఉన్న స్థానిక సమస్యలు ఏ వైనా సామిడి గోపాల్ రెడ్డి అను నేను ఉన్నానని హామీస్తునను

## "సర్" కార్యక్రమంలో భాగంగా "మన ఓటు - మన భాధ్యత" బిఎల్ఏ : మైసోళ్ళ ప్రవీణ్ కుమార్



**వలిగొండ మీడియా టుడే జూలై : 03**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో "సర్" ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా "మన ఓటు– మన బాధ్యత" నినాదంతో వలిగొండ పట్టణంలో 251 పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు నింపటం జరిగినది. ఈ కార్యక్రమంలో 251 బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఏ) వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ) పంజాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ కె విజయలక్ష్మి కి టీజీవో ఖమ్మం జిల్లా అభినందన

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపాల్ గా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి కి టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో జిల్లా కార్యవర్గం అభినందనలు తెలియజేశారు, ప్రభుత్వ బాలికల కళాశాల ను ఖమ్మంలో ముందు వరుసలో ఉంచాలని, కళాశాల అభివృద్ధికి అంకిత భావం కలిగిన ప్రిన్సిపల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జి జే ఎల్ ఏ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి , ప్రిన్సిపాల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కే ఎస్ రామారావు , వాసిరెడ్డి శ్రీనివాస్ , జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు ప్రమీల , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు. మహేష్ , ప్రిన్సిపల్స్ విజయ కుమారి , సింహాచలం , టీజీవో కార్యవర్గ సభ్యులు జాన్ పాటిల్, చంద్రకళ, రామయ్య, మరియు ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఎండు గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసిన ఎన్ ఫోర్స్ మెంట్

**నిజామాబాద్ (మీడియా టుడే )జూలై 03...**



నిజామాబాద్ నగరంలోని పూలాంగ్,బోధన్ రోడ్డు ప్రాంతంలో ఎండు గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకుని అరెస్టు చేశారు.ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి నగరంలో దాడులు నిర్వహించారు.ఈ దాడులలో ఎండు గంజాయి తో ఉన్న నిజామాబాద్ కు చెందిన షేక్ సమీర్, నగరంలోని పూలాంగ్ కు చెందిన రిజ్వాన్ లను పట్టుకొని వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ వెంకటేష్ తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఈ దాడిలో ఎస్ఐ రాం కుమార్,సిబ్బంది భూమన్న,విఠల్, లక్ష్మి నరసయ్య,శివ కుమార్,సాయి కుమార్, శ్యాంసుందర్,ప్రకాశ్ లు పాల్గొన్నారు.

## ఏపెక్స్ స్పెల్‌బీలో ఆవే మరియా విద్యార్థుల సత్తా

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో 24 అవార్డులు
- రెండు విభాగాల్లోనూ 13 మంది విజేతలు
- పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యార్థులు




**ఉప్పల్, జూలై 3(మీడియా టుడే ప్రతినిధి):**

రామంతాపూర్‌లోని సీబీఎస్‌ఈ ఆవే మరియా పాఠశాల విద్యార్థులు ఏపెక్స్ నేషనల్ స్పెల్‌బీ--2025--26 పోటీల్లో ప్రతిభ చాటారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో మొత్తం 24 అవార్డులు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో 29,047 మంది విద్యార్థులు పాల్గొనగా, పాఠశాలకు చెందిన 13 మంది విజేతలుగా నిలిచారు. జాతీయ స్థాయి పోటీల్లో 42,705 మంది పోటీపడగా, అక్కడ కూడా 13 మంది విద్యార్థులు అవార్డులు అందుకున్నారు.విద్యార్థుల క్రమబద్ధమైన సాధన, మాక్ స్పెల్లింగ్ డ్రిల్స్, ఇంగ్లీషు విభాగం అందించిన ప్రత్యేక శిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విజయానికి దోహదపడినట్లు యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ కె. జయ ప్రతాప్ మాట్లాడుతూ, భాషపై పట్టు, పదాల అర్థంపై అవగాహన విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ఈ విజయం విద్యార్థుల కృషి, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జూలై03(మీడియా టుడే)**

జిల్లాలో కురిసే వర్షాలు, సంభవించే విపత్తు పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు వర్షాల పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ఎక్కడైనా వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉంటే ముందుగానే చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు, అత్యవసర సేవలు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఎం పి ఓ లు, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంక్షేమ పథకాలను సీఎస్‌సీ డిజిటల్ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తేవాలి

**ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వినతి**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 3**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) డిజిటల్ సేవా కేంద్రాల ద్వారా డిజిటలైజేషన్ చేసి గ్రామీణ ప్రజలకు చేరువ చేయాలని తెలంగాణ సీఎస్‌సీ వీఎల్ఈ డిజిటల్ సేవా సొసైటీ (టీసీవీడీఎస్ఎస్) ప్రతినిధులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం సమర్పించారు.జగిత్యాల జిల్లాలో నిర్వహించిన 'దిశ' కార్యక్రమానికి హాజరైన ఎంపీ అరవింద్‌ను శుక్రవారం కలిసి సొసైటీ ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా టీసీవీడీఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 13 వేలకుపైగా సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయని తెలిపారు.గత 11 సంవత్సరాలుగా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా జాతీయ డిజిటల్ అక్షరాస్యత మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ కింద ఉచిత కంప్యూటర్ శిక్షణ, జాతీయ ఫైబర్ నెట్‌వర్క్ అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సర్వేలు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్--రాజీవ్ ఆరోగ్యశ్రీ, జాతీయ ఉపకార వేతన పథకం, ఆధార్ నవీకరణ సేవలు, ప్రధానమంత్రి విశ్వకర్మ, ఈ--శ్రమ్, ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్, కిసాన్ మాన్‌ధన్, డిజిపే సేవలు, పంటల బీమా పథకం, పోషణ ట్రాకర్, ప్రధానమంత్రి కిసాన్, టెలి లా, పశు వైద్య, ఆరోగ్య సేవలు, జాతీయ పెన్షన్ వ్యవస్థతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అనేక ప్రజా సంక్షేమ సేవలను అందిస్తున్నామని వివరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలు ఇప్పటికీ సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాల్లో అందుబాటులో లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల దరఖాస్తు ప్రక్రియను సీఎస్‌సీ వ్యవస్థలో అనుసంధానం చేస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత సులభంగా సేవలు అందుతాయని, ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు



అవకాశం ఉంటుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా ప్రయోజన సేవలను కూడా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా అందించే అవకాశం కల్పించాలని టీసీవీడీఎస్ఎస్ ప్రతినిధులు కోరారు. ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ అరవింద్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ వీఎల్ఈ నిర్వహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్‌కు నూతన పోలీస్ స్టేషన్ భవనం

**ప్రారంభించిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి**

**ప్రజలకు మరింత చేరువలో పోలీసు సేవలు : ఎస్పీ పరితోష్ పంకజ్.**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,బ్యూరో. జూలై 3.**

కల్హేర్ మండలంలో నూతనంగా నిర్మించిన కల్హేర్ పోలీస్ స్టేషన్ భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ముఖ్యంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాల పునర్విభజన అనంతరం ఏర్పడిన కల్హేర్ పోలీస్ స్టేషన్ ఇప్పటివరకు తాత్కాలికంగా గ్రంథాలయ భవనంలో కొనసాగిందని, ప్రస్తుతం అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనంలో సేవలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కొత్త భవనం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మండల ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు.యువత మాదక ద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. ఎక్కడైనా గంజాయి సాగు లేదా మాదక ద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే జిల్లా ఎస్–న్యాబ్ హెల్ప్‌లైన్ 8712656777కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో మౌలిక సదుపాయాలు కీలకమన్నారు. నూతన పోలీస్ స్టేషన్ భవనం పోలీసు సిబ్బంది విధి నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టీ సీఐ వెంకట్ రెడ్డి, కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్, సిర్గాపూర్ ఎస్ఐ జి. మహేష్, కంగ్టీ ఎస్ఐ దుర్గారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థిరాభివృద్ధికి నీటి భద్రత అత్యవసరం

**పారిశ్రామిక పార్కుల్లో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానం తప్పనిసరి - టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో.జూలై 3.**

పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల మనుగడకు పటిష్ట నీటి నిర్వహణ కీలకమని ఆమె స్పష్టం చేశారు.ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'ది పార్క్' హోటల్‌లో గురువారం నిర్వహించిన "నీటి భద్రత – పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి భద్రత లేకుండా శాశ్వత పారిశ్రామిక వృద్ధి సాధ్యం కాదన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న ప్రతి పారిశ్రామిక పార్కులో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధాన్నా, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను తప్పనిసరి చేయనున్నట్లు వెల్లడించారు.పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు వినియోగించాలని ఆమె సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశ్రమల అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు .భూగర్భ జలాలు క్షీణిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమలు ఐఓటీ (×శీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వంటి స్మార్ట్ సాంకేతికతను వినియోగించి నీటి వృథా, లీకేజీలను అరికట్టాల్సిన అవసరం ఉందని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు.ఈ సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణ, భవిష్యత్ సవాళ్లపై విస్తృతంగా చర్చించారు.




# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

**క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించాలి**

**రెండు చోట్ల ఓటు ఉంటే ఒకే చోటుకే పరిమితం - తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్**

**మీడియా టుడే న్యూస్,గీసుకొండ, జూలై 03**

దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను బూత్ స్థాయిలో అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని గీసుకొండ తహసీల్దార్ యం. డి. రియాజుద్దీన్ తెలిపారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పంచాయతీ అధికారులు,బి యల్ ఓ లు,బిఎల్ఏ లతో ఆయన శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, జూన్ నెలాఖరు నుండి ప్రారంభమైన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో ఆధునీకరించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. కొందరికి రెండు వేర్వేరు ప్రాంతాలలో ఓటు హక్కు ఉంటోందని,అలాంటి వారు ఏదో ఒక చోట మాత్రమే తమ ఓటును ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించడంతో పాటు,నకిలీ,మరణించిన వారి పేర్లను తొలగించాలని సూచించారు.జూన్ 30 నుండి జూలై 29 వరకు బి యల్ ఓ లు వివరాల సేకరణ పూర్తి చేయాలని అన్నారు.కొత్త ఓటర్లు నివాస ధ్రువ పత్రం తో పాటు తమ పుట్టిన తేదీని బట్టి బర్త్ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్,10వ తరగతి సర్టిఫికేట్, ప్రభుత్వ గుర్తింపు కార్డులలో ఏదేని ఒక దానిని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటర్లు నేరుగా కుడా ఆన్‌లైన్‌లో నమోదు,చేర్పులు,మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో వివాహమైన మహిళలు తమ పుట్టింటి వివరాలను నమోదు చేయాలని, సందేహాలుంటే 1950 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు.గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ



కార్యదర్శులు, ఎల్ఓలు,బియల్ఏ లు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా తుది జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వెన్న కృష్ణవేణి మాట్లాడుతూ సమిష్టి కృషితో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మండలములో విజయవంతం చేసి జిల్లా లో మండలాన్ని ఆదర్శ్యశీ గా నిలపాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల్ ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఉదయ శ్రీ,ఆర్ ఐ లు సాంబయ్య,మధు చంద్ర, టి ఓ టి లు రాంబాబు,భాస్కర్, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు,బియ అల్ఏ లు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ కాలనీ శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం (పర్ణశాల )

## యందు షాపుల బహిరంగ వేలం

**-కార్య నిర్వహణాధికారి ఇందిరా నగర్ కాలనీ పర్ణశాల దేవస్థానం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

దేవస్థానమునకు గల షాప్ నెం.1 మరియు 11లను బహిరంగ వేలం ద్వారా కిరాయికియిచ్చుటకు గాను ది.13.07.2026సోమవారం ఉదయం 11.00 గం॥కు బహిరంగవేలంనిర్వహించబడును. ప్రతి షాపుకు టెండరు షెడ్యూలులో చూపిన విధముగా డిపాజిట్ చెల్లించవలయును. ఇట్టి డిపాజిట్ను డి.డి.లేదా నగదు రూపములో చెల్లించి పాటలో పాల్గొనవలయును. బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు. మిగిలిన షరతుల వివరములకు ఆలయము నందు సంప్రదించి తెలుసుకొనగలరు. ఈ వేలంపాటను వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానము వారికి అధికారము కలదు.0

## అన్న--అక్క మెంటర్‌షిప్ కార్యక్రమంలో

# టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రారంభం

**- ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 100 మంది విద్యార్థుల భాగస్వామ్యం**

**- 20 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యపై అవగాహన కల్పించనున్న ఇంటర్న్లు**

**- బోధనతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచన**



**ఉప్పల్, జూలై 3 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్న--అక్క మెంటర్‌షిప్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కళాశాల నుంచి 100 మంది విద్యార్థులను ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మ్యాపింగ్ చేసిన 20 ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ పరిజ్ఞానం పెంపొందడంతో పాటు కళాశాల విద్యార్థుల్లో బోధన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఇంటర్న్‌షిప్‌ను క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పూర్తి చేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమాన్ని కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ, డాక్టర్ యమునారాణి, డాక్టర్ శ్రీనివాసరావు సమన్వయం చేస్తున్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీయూపీఎస్ పర్వతాపూర్, జెడ్పీహెచ్ఎస్ అన్నోజిగూడ ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్వారి తులసికి సన్మానించిన ఉపాధ్యాయులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 3 :** జాతీయ స్థాయిలో హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా జాతీయ అవార్డు పర్యావరణ మిత్ర అవార్డు అందుకున్న పట్వారి తులసిని ఆర్మూర్ పట్టణ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వనజ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్వారీ తులసి సేవలు ఆదర్శం అని, గతంలో మా పాఠశాలకు తన వంతు సేవలు అందించారని ఈ అవార్డు జిల్లా నుండి పట్వారీ తులసి కి రావడం ఆనందంగా, గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవితా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విధుశేఖర భారతి స్వామి వారిచే మహా కుంభాభిషేకం



**మీడియా టుడే ఎర్రుపాలెం:** తెలంగాణ తిరుపతి జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రాతఃకల అర్చనలు చతుర్వేద పారాయణాలు అనంతరం ఉదయం 9:30 గంటలకు స్వామివారి ఆలయం విమాన గోపురం కు శ్రీ శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ స్వామి వారి కరకమల సజాతువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి చే మహా కుంభాభిషేకం మరియు సంప్రోక్షణ కార్యక్రమం భక్త సందోహం నడుమ విశేషంగా నిర్వహించడం జరిగినది. అనంతరం భక్తులకు అనుగ్రహ భాషనములు ఇవ్వడం జరిగినది. భక్తులకు శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా కమిటీ వారు అన్నదాన కార్యక్రమంలో సుమారు 6000 మంది భక్తులకు అన్న ప్రసాదం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవ శర్మ, సర్పంచి తుళ్లూరు నిర్మల్ కుమారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకులా మాత స్టేడియం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరావు, గ్రామస్తులు, భక్తులు, ప్రజాప్రతినిధులు విరివిగా పాల్గొన్నారు

## బాధితులకు భీమా నగదు అందజేసిన .. శీలం అక్కిరెడ్డి



**మీడియా టుడే ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని పెద్ద గోపవరం సహకార సంఘ సభ్యురాలు మువ్వా మీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమెకు ప్రభుత్వం నుండి 50 వేల రూపాయలు బీమా నగదు మంజూరైనట్లు సొసైటీ అధ్యక్షులు శీల అక్కిరెడ్డి తెలిపారు. బన్నిగండ్లపాడు గ్రామానికి చెందిన మువ్వ మీరమ్మ పెద్ద గోపురం సహకార సంఘంలో సభ్యత్వం ఉండటం వలన భీమా నగదు ఆమె కుమారుడు మొవ్వ నరేష్ కి సొసైటీ అధ్యక్షులు చేతుల మీదగా సొసైటీలో శుక్రవారం నగదును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది సీఈఓ ఏసుబాబు,ప్రసాదు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# భూసేకరణ ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీల అమల్లో వేగం పెంచాలి

## ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 3:**

భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో వేగం పెంచాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో, సింగరేణి సంస్థలకుజరుగుతున్న భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ అంశంపై పిఎన్, పిడి, అవార్డు తదితర ప్రక్రియను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు అందాల్సిన ప్యాకేజీలను ఆలస్యం లేకుండా,నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో అందించాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వంఈ అంశాలకుఇస్తున్నప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, భూసేకరణకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ సేకరణ పూర్తి అయితే తక్షణమే ఇరిగేషన్ శాఖకుభూములను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు ఎగ్గొట్టేందుకు కేసీఆర్‌పై అబద్ధపు ఆరోపణలు

## - మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ఫైర్

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి గత ముఖ్యమంత్రి కే.సి.ఆర్‌పై అప్పుల పేరుతో తప్పుడు ఆరోపణలు చేస్తోందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రెస్ మీట్‌లో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని ప్రకటించిన కాంగ్రెస్ నేతలు మాట తప్పారని ఆయన విమర్శించారు. అక్కడికి వెళ్లిన బి.ఆర్.ఎస్ నాయకులు హరీష్ రావు, ప్రవీణ్ కుమార్ తదితరులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అదేవిధంగా, కేటీఆర్‌ను బి.ఆర్.ఎస్ భవన్‌లోనే అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ మాట్లాడినా అబద్ధాలే చెబుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పింఛన్ల విషయంలో మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు సుమారు నాలుగు లక్షల కోట్ల అప్పు తీసుకుని, గత ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని అన్నారు. పది సంవత్సరాల కాలంలో కే.సి.ఆర్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రెండు లక్షల అరవై వేల కోట్లేనని గుర్తుచేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే చేపట్టినవేనని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. రైతు బంధు కింద సుమారు ముప్పై వేల కోట్ల బాకీలు ఉన్నాయని, రైతు భీమా, వరి బోనస్, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వంటి పథకాల హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోస్గి బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు, బెజ్జు నీలప్ప, చెన్నారం సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సాయిలు, శ్రీశైలం, నరేష్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, శేఖర్, మణికంఠ వెంకటేష్, బుగ్గప్ప, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, చెన్నప్ప, బిచ్చప్ప, నారాయణ బాల్ రాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్ 12 విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఆపరేషన్ ముస్కాన్ పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 03**

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 12 విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ 12 పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తప్పిపోయిన, పారిపోయిన పిల్లలు బాల కార్మికులుగా మారిన వారిని సంరక్షించి వారి స్వస్థలాలకు చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం ప్రతి సంవత్సరం జనవరి, జూలై నెలల్లో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 1 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తప్పిపోయిన, పారిపోయిన పిల్లల్ని వెతికి పట్టుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన దర్పన్ యాప్ ను వినియోగించాలని సూచించారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ నుండి మిస్సింగ్ చిల్డ్రన్ సంబంధిత సమాచారం తీసుకుని అన్ని విభాగాలు సమన్వయంతో వారిని గుర్తించేందుకు చేరదీసేందుకు కృషి చేయాలని తెలిపారు. అలాగే ఇటుక బట్టీలు, బేకరీ షాపులు, మెకానిక్ షాప్ లు ఇండ్ల నిర్మాణ పనులు,వ్యవసాయ పనులు, ఇతర పనుల్లో బాల కార్మికులతో పని చేయించుకోవడం నేరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై కఠినంగా వ్యవహరించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారించాలని సూచించారు. అలాగే బాల కార్మికులుగా మారిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తూ వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. ఆలయాల ప్రాంతంలో భిక్షాటన చేసే పిల్లలను ఖాళీగా తిరుగుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడే పిల్లలను గుర్తించాలని సూచించారు. వారిని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చేర్పించాలని పేర్కొన్నారు. పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు కోసం కౌన్సెలింగ్ నిర్వహించి విద్యారంగం వైపు వెళ్లేలా చూడాలని తెలిపారు. ఒకవేళ విద్య పట్ల ఆసక్తి లేకపోతే ఏదైనా శిక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయించాలని, ఐ టీ ఐ ఏటీసీ పాలిటెక్నిక్, న్యాక్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బస్ స్టేషన్, బస్సుల లో ఎవరైనా అనాథ పిల్లలు, మహిళలు కనపడితే 1098 లేదా181కు కాల్ చేయాలని రవాణా శాఖ ఆర్టీసీ డిపో మేనేజర్లకు, అందరూ ఆర్టీసీ సిబ్బందికి సూచించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, దేవాదాయ శాఖ, స్వయం సహాయక సంఘాలు సమన్వయంతో పిల్లల సమాచారాన్ని అందించాలని వారి భవిష్యత్తు కోసం సహకరించాలని సూచించారు. బాల కార్మిక చట్టం అమలు కోసం లేబర్ ఆఫీసర్ తప్పనిసరిగా అన్ని ఎస్టాబ్లిష్మెంట్లను తనిఖీ చేయాలని సూచించారు .కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, సభ్యులు ఖాజా, ఐసీపీఎస్ మిషన్ వాత్సల్య సిబ్బంది కవిత, అంజయ్య గగన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని రాజకీయ రణరంగంగా మార్చొద్దు

**కార్మికుల చెమటను రాజకీయ లాభాలకు వాడుకోవద్దు**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**



**కొత్తగూడెం: జులై 3 వినోద్ మీడియా టుడే**

సింగరేణి సంస్థను రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకు వేదికగా మార్చడం తగదని, కార్మికుల చెమటను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించవద్దని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి గణాంకాలపై మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడాలనుకుంటే అందుకు సరైన వేదిక తెలంగాణ శాసనసభేనని ఆయన పేర్కొన్నారు. అక్కడ ప్రభుత్వం, అవసరమైతే సింగరేణి యాజమాన్యం అధికారికంగా సమాధానం ఇస్తుందని, గనులపైకి వచ్చి పదేపదే మీడియా సమావేశాలు నిర్వహించడం ద్వారా సంస్థను రాజకీయ వివాదాల్లోకి లాగడం వల్ల సంస్థ ప్రతిష్ట దెబ్బతింటుందని అన్నారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 7.5 మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి చూపించారంటూ ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్న ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ అప్పట్లోనే బహిరంగంగా విమర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు స్పందించని వారు ఇప్పుడు నీతులు చెప్పడం రాజకీయ అవకాశవాదమేనని విమర్శించారు. ప్రభుత్వం ఎవరిదైనా తప్పు జరిగితే ప్రశ్నించడం ఏఐటీయూసీ విధానమని స్పష్టం చేశారు. గతంలోనూ బొగ్గు ఉత్పత్తి గణాంకాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయని, కానీ సింగరేణి ప్రతిష్ఠకు భంగం కలిగించే రాజకీయాలను మాత్రం ఎప్పుడూ వ్యతిరేకించమని చెప్పారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మాజీ మంత్రి హరీష్‌రావు పదేపదే ఏకవచనంతో సంబోధించడం హుందాతనానికి విరుద్ధమని అన్నారు. రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు కానీ పరస్పర గౌరవం పాటించడం ప్రతి నాయకుడి బాధ్యత అని సూచించారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని చేపట్టిన నిరాహార దీక్ష సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని ఆరోపించారు. బొగ్గు దొంగతనం జరగలేదని ఆయన చెప్పలేదని, లక్ష్యాన్ని అందుకోక పోయినా వచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించడం కూడా తప్పేనని ఆయన స్పష్టం చేశారని తెలిపారు. కార్మికుల్లో అయోమయం రాకూడదనే ఉద్దేశంతోనే ఆ వ్యాఖ్యలు చేశారని వివరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సంస్థ పేరును రాజకీయ ప్రచారానికి ఆయుధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 70 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును పణంగా పెట్టి రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. గనుల వద్ద అధికారులపై అనవసర ఒత్తిడి తెచ్చి బొగ్గు ఉత్పత్తి చూపించాలని ప్రయత్నించడం వల్ల కార్మికులు అభద్రతకు గురవుతారని హెచ్చరించారు. ఇప్పటికే అధిక రాజకీయ జోక్యం, అవినీతి కారణంగా సింగరేణి తీవ్రంగా నష్టపోయిందని, సంస్థ భవిష్యత్తుపై కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు. సింగరేణిని రాజకీయాలకు అతీతంగా ఉంచడం, కార్మికుల హక్కులను కాపాడడం, సంస్థ ప్రతిష్టను పరిరక్షించడం, సంస్థ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఏఐటీయూసీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విషయంలో కార్మికులం దరూ ఐక్యంగా ఉండాలని కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**- ఉప్పల్‌లో బూత్‌లను పరిశీలించిన శిల్పారెడ్డి**

**- ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించాలని సూచన**

**- అనుమానాస్పద ఓటర్ల నమోదుపై పరిశీలనకు విజ్ఞప్తి**



**ఉప్పల్, జూలై 3 (మీడియా టుడే ప్రతినిధి):**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఉప్పల్ డివిజన్‌లో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి శుక్రవారం పలు బూత్‌లను పరిశీలించారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మర్నేని ఫణేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో బీఎల్‌వోలతో మాట్లాడి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శిల్పారెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఏ ఓటరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మర్నేని ఫణేంద్ర మాట్లాడుతూ, ఉప్పల్ డివిజన్‌లో పలువురు ఓటర్లు నివాసాలు మార్చుకున్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఒకే ఇంటి నంబరుపై 30 నుంచి 50 వరకు ఓట్లు నమోదైనట్లు గుర్తించామని, అలాంటి నమోదులను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## దోస్త్‌లో అడ్మిషన్లకు నేడే (జూలై-4) చివరి తేదీ

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 2026-27 విద్యాసంస్థరానికి గాను డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రవేశాల ప్రక్రియ జూలై 4 శనివారం తో ముగుస్తుంది కావున ఇప్పటికే మొదటి, రెండవ, మూడవ విడతలలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకుని సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకున్న విద్యార్థులంతా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చి అడ్మిషన్ పొందగలరని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంకట్‌రెడ్డి నగర్‌లో 11 కేవీ లైన్ల సమస్యకు పరిష్కారం

**- రూ.30 లక్షలతో భూగర్భ కేబుల్ ఏర్పాటు**

**- 2016 ప్రమాదం తర్వాత పరిష్కారమైన సమస్య**

**- కాలనీవాసుల హర్షం.. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



**ఉప్పల్, జూలై 3 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట్‌రెడ్డి నగర్ కాలనీలో ఎన్నేళ్లుగా ప్రజలను వేధిస్తున్న 11 కేవీ విద్యుత్ లైన్ల సమస్యకు తెరపడింది. రూ.30 లక్షల వ్యయంతో భూగర్భ కేబుల్ ఏర్పాటు పనులను పూర్తి చేయడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. కాలనీలోని బస్‌స్టాప్ నుంచి గల్లీ వరకు సుమారు 500 అడుగుల మేర ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా గతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 2016లో విద్యుత్ షాక్‌కు గురై ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి కాలును కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. సమస్యను స్థానికులు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లగా, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి చొరవతో విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి రూ.30 లక్షల అంచనాతో పనులు మంజూరు చేయించారు. అనంతరం భూగర్భ కేబుల్ ఏర్పాటు పనులను పూర్తిచేశారు. సమస్య పరిష్కారమైన సందర్భంగా కాలనీవాసులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మందముల పరమేశ్వర్‌రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బడి ముంగిట బురదగుంటలు

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం!

**పిల్లలకు దారి వేసిన ఉపాధ్యాయులు పాలకులకు ఎప్పుడు బాధ్యత?**

**రామవరం హైస్కూల్ వద్ద వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని**

**రామవరం పరిరక్షణ కమిటీ డిమాండ్**



**రామవరం: జులై 3 వినోద్ మీడియా టుడే**

బడి అంటే భవిష్యత్ భారతాన్ని తీర్చిదిద్దే ఆలయం. అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానాన్ని పంచే పవిత్ర స్థలం. అలాంటి విద్యాలయం ముంగిటే బురదగుంటలు, నిల్వ నీరు, అధ్వాన్నమైన రహదారులు విద్యార్థులకు స్వాగతం పలకడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పే పాలకులు, చిన్నారులు ప్రతిరోజూ నడిచే బడి దారిని కూడా బాగు చేయలేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. రామవరం హైస్కూల్ ప్రధాన ద్వారం ముందు వర్షపు నీరు నిలిచి భారీ బురదగుంటలు ఏర్పడ్డాయి. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు జారి పడే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ దయనీయ పరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు "మన బడి మన బాధ్యత" అనే భావనతో భోజన విరామ సమయంలో స్వయంగా గుంతల్లో నిలిచిన నీటిని దారి మళ్లించి, పిల్లలు సురక్షితంగా నడిచేందుకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని ఉపాధ్యాయులు చేయాల్సి రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం ఆరో డివిజన్‌లో అడుగడుగునా గుంతలు, బురదతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే చిన్నారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బడి బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యపై గొప్పలు చెప్పడం కాదు... విద్యార్థులకు సురక్షితమైన దారి కల్పించడమే ప్రభుత్వ అసలు బాధ్యత. రామవరం హైస్కూల్ గేటు బయట నుంచి లోపలి వరకు తక్షణమే సీసీ రోడ్డు నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని రామవరం పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న సింగరేణి యాజమాన్యం రామవరం హైస్కూల్‌కు కూడా మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి. లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రామవరం పరిరక్షణ కమిటీ హెచ్చరించింది.

## కేజీబీవీ బాలికలు నీట్, ఎంసెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి

# డాక్టర్లుగా, ఉన్నత వృత్తి నిపుణులుగా ఎదగాలి

### హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి..





**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) గ్రామీణ, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల జీవితాలను మార్చే విద్యా కేంద్రాలుగా నిలుస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అత్యుత్తమ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని నీట్, ఎంసెట్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు తదితర ఉన్నత స్థానాలను అధిరోహించాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీలో విద్యార్థినుల సంక్షేమం, వసతి సౌకర్యాల మెరుగుదలకు ఆర్జెడి ఎం సోమిరెడ్డి సూచనల మేరకు ఎస్‌వీఎస్ ఆసుపత్రి సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద సుమారు రూ.1 లక్ష విలువైన పలు ఆధునిక పరికరాలను అందించిందని. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ ఎం. సోమిరెడ్డితో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఐ. విజయ్‌కుమారి, జీసీడీవో అస్త్రఖాద్రి పాల్గొని కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల వినియోగార్థం 25 లీటర్ల సామర్థ్యం కలిగిన మూడు వేడి నీటి గీజర్లు, 15 కిలోల సామర్థ్యం గల ఆధునిక రోటీ మేకింగ్ మిషన్, 16 కిలోల స్టీల్ కుక్కర్, 20 లీటర్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది కూల్ వాటర్ బాటిల్లను అందజేశారు. ఈ పరికరాల ద్వారా కేజీబీవీలో విద్యార్థినులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధిని అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుంటోందన్నారు. కేజీబీవీల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, పోషకాహారం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్య, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, కెరీర్ మార్గదర్శకం వంటి అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను ప్రతి విద్యార్థిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఆర్జెడి సూచించారు. విద్యార్థినులు కేవలం వార్షిక పరీక్షల్లోనే కాకుండా నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రతి రోజు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. బాలికల విద్యే కుటుంబాభివృద్ధికి, సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్న ఆర్జెడి, ఒక బాలిక ఉన్నత విద్యను అభ్యసిస్తే ఒక కుటుంబమే కాదు, భావితరాల భవిష్యత్తు కూడా మారుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలకు సహకరిస్తున్న ఎస్‌వీఎస్ సంస్థ సేవలను ఆర్జేడీ ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇతర సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి మాట్లాడుతూ.... విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలనను అలవర్చుకోవాలని సూచించారు. కేజీబీవీల్లో అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆర్ జె డి ప్రత్యేక చొరవతో కేజీబీవీ విద్యార్థులకు నిత్యం అవసరమైన పరికరాలను అందజేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. విద్యాభివృద్ధికి తో పాటు విద్యార్థుల వసతుల కల్పనకు కృషి చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులు విద్యార్థినులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, సౌకర్యాలు, పోటీ పరీక్షల సన్నద్ధత గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్‌వీఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునః ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు తరలి వచ్చిన భక్తజనం**

**మర్కూక్ జులై 03(మీడియా టు డే )**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని గత మూడు రోజులుగా వేద పండితులు మాధవ శర్మ, కార్తీక శర్మ, భావనంద శర్మ,శ్యాం ప్రసాద్ శర్మ వేద పండితుల మధ్య మంత్రోత్సవాలతో బొడ్రాయి పునః ప్రతిష్ట మహోత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో నెలకొన్న ఈ ఆధ్యాత్మిక వైభవానికి మండల నాయకుల ఆహ్వానం మేరకు రాష్ట్ర మైనింగ్ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై బొడ్రాయి ప్రతిష్టి కార్యక్రమాలను తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాయకులు ఉత్సాహంతో పాల్గొని ముందుగా మంత్రి వివేక్ వెంకటస్వామికి గజమాల తో స్వాగతం పలికారు. అనంతరం మండల నాయకులు పురోహితులు శాలువాతో సత్కరించి అమ్మవారి కృపతో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బొడ్రాయి దేవతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంప్రదాయాలను కాపాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు దశలవారీగా అందుతాయని అన్నారు. గత ప్రభుత్వం మల్లన్న సాగర్ పేరు మీద తొమ్మిది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని వాటికి మిత్తే నాలుగు వేల కోట్లు కట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో విక్రమ్, తహసిల్దార్ సరిత, ఎస్సై యునాస్ అహ్మద్ అలీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశంగౌడ్ ,ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చెర్మన్ తాండ కనకయ్య గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు,మర్కూక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి, వర్ధరాజ్ పూర్ సర్పంచ్ మడమైన కిష్టయ్య, ఇప్పలగూడెం సర్పంచ్ నాగిరెడ్డి, వంటి మామిడి మార్కెట్ డైరెక్టర్ శేఖర్ గుప్త, వెంకటేష్, మండల ఏసీ సెల్ అధ్యక్షులు ఇసుకంటి బాబు చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా విప్లవ గాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు ఘన నివాళి

**-ఖమ్మం జిల్లా ఎంఎల్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించిన**

**ఖమ్మం నగర బిఆర్ ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మంజిల్లాప్రజావిప్లవగాయకుడు,ఉద్యమకళాకారుడు,కామ్రేడరుణోదయనాగన్నఅనారోగ్యంతో కన్నుమూయడం అత్యంత విషాదకరం. ఆయన పార్థివ దేహాన్ని ఖమ్మం జిల్లా ఎంఎల్ పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచగా, అక్కడికి వెళ్లిన ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు నాగన్న పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పగడాల నాగరాజు మాట్లాడుతూ"కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఒక ఉద్యమ స్వరం. ఒక గాయకుడు మాత్రమే కాదు. అణగారిన ప్రజల ఆక్రందనకు గొంతుక. ఆయన పాడిన ప్రతి పాట పీడిత, తాడిత, శ్రమజీవి ప్రజల హక్కుల కోసం మారుమోగిన పోరాట నినాదం. ఆయన గళం వినిపించిన చోట అన్యాయంపై ప్రశ్నలు పుట్టేవి... దోపిడీపై నిరసన మిన్నంటేది. నేటి కాలంలో పేరు, డబ్బు, ప్రచారం కోసం కళను వ్యాపారంగా మార్చుకున్న వారిని చూస్తున్నాం. కానీ నాగన్న మాత్రం తన కళను ఎప్పుడూ అమ్ముకోలేదు. ఆయన తన గానాన్ని సంపాదనకు కాదు, సమాజ మార్పుకు అంకితం చేశారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల పక్షాన నిలిచే రాజకీయ విలువల కోసం జీవితాంతం నిబద్ధతతో పోరాడిన నిజమైన పార్టీ సైనికుడు. కటిక పేదరికం ఆయనను వెన్నాడినా, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన ఆశయాలను విడిచిపెట్టలేదు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన సమయంలో కూడా చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడం మన సమాజానికి బాధాకరమైన వాస్తవం. ఆ క్లిష్ట సమయంలో ఆయన అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అండగా నిలవడం ఆయన ప్రజల హృదయాల్లో ఎంత గొప్ప స్థానం సంపాదించుకున్నారో తెలియజేస్తుంది. నాగన్న గళం ఎప్పుడూ అణగారిన వర్గాల ఆవేదనను ఆలపించింది. ఆయన పాటలు అధికారాల ముందు తలవంచలేదు; అన్యాయం, వివక్ష, దోపిడీ, అసమానతలపై నిర్భయంగా ప్రశ్నించాయి. అందుకే ఆ అరుణోదయ కళాకారునకు విప్లవ జోహార్లు.





## పల్కపల్లి గ్రామంలో జరిగిన ఉచిత బీటీ బోల్‌గార్డ్ పత్తి విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.




**మీడియా టుడే అచ్చంపేట (జూలై 3):**

అచ్చంపేట మండల పరిధిలోని పల్కపల్లి గ్రామంలో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గ్రామంలో జరిగిన ఉచిత బిటి బోల్ గార్డ్ పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మారాలన్నా, పెట్టుబడి భారం తగ్గాలన్నా ప్రభుత్వాల మద్దతు ఎంతో అవసరం. పంపిణీ చేస్తున్న ఉచిత విత్తనాలు మన రైతులపై పెట్టుబడి భారాన్ని కొంతైనా తగ్గిస్తాయని నేను ఆశిస్తున్నానని అన్నారు. ఈ బీటీ బోల్‌గార్డ్ పత్తి విత్తనాలు తెగుళ్లను తట్టుకుని, అధిక దిగుబడిని ఇచ్చే రకానికి చెందినవి. వ్యవసాయ అధికారులు చెప్పిన సూచనలు పాటిస్తూ, సరైన యాజమాన్య పద్ధతులు అవలంబించి రైతులు మంచి లాభాలు సాధించాలని కోరుకుంటున్నానని,మన అచ్చంపేటనియోజకవర్గంలోనిలి ప్రతి రైతుకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, మరియు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చూడటం నా బాధ్యతని. పల్కపల్లి గ్రామ రైతాంగానికి ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందని అన్నారు. రైతు కళ్లలో ఆనందం చూసినప్పుడే మన శ్రమకు సార్థకత లభిస్తుందని. ఈ ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మన గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ ఏడాది మీకు మంచి పంట పండి, లాభాలు రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని బాబు మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని బాబు అనారోగ్యతో మరణించడంతో శుక్రవారం రోజు ఆయన పార్థివదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. వీరివెంటా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కందడి అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.



# "అవయవదానం మహాదానం"

## మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం

### ఉస్మానియా డాక్టర్లు తెలంగాణతో పాటు, యావత్ దేశానికే గర్వకారణమైన ఘనతను సాధించారు - ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 03: భారత్‌లోనే తొలిసారిగా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఒకే రోగికి, ఒకేసారి ఐదు అవయవాల (మల్టీ-విసెరల్) మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి దేశ వైద్య చరిత్రలో అరుదైన ఘనత సాధించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సందర్భంగా ట్రాన్స్‌ప్లాంట్ బృందానికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉస్మానియా డాక్టర్లు తెలంగాణతో పాటు, యావత్ దేశానికే గర్వకారణమైన ఘనతను సాధించారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా భావించే మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమన్నారు. డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ బృందం 36 గంటల పాటు శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం అసాధారణ విజయమని కొనియాడారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, అనస్థీషియా నిపుణులు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, క్రిటికల్ కేర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు, ఇతర సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే, అవయవదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోసిన అవయవదాత కుటుంబ సభ్యుల సేవాభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందిస్తూ, "అవయవదానం.. మహాదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ సమాజంలో విస్తృతంగా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా, పోటీగా వైద్య సేవలు అందించే విధంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఆరోగ్యశాఖలో సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేశామని, తాజాగా మరో 6238 పోస్టులను మంజూరు చేశామని మంత్రి గుర్తు చేశారు. పాత భవనాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే ప్రజలకు అన్నిరకాల మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తున్నారని మంత్రి ప్రశంసించారు.

# ఏకపక్షంగా నిరంకుశంగా వేసిన దేవస్థానం ట్రస్ట్ బోర్డు

### ఉమ్మడి నల్గొండ జిల్లా వాసులకు అవకాశం లేనందుకు ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి



మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరియు ఆలేరు ప్రాంతవాసులకు అవకాశం కల్పించకుండా నిరంకుశంగా ఏకపక్షంగా కమిటీ నిర్ణయించిన దానిపై శుక్రవారం రోజు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచులు రాంగోపాల్ రెడ్డి, కలకుంట్ల శేఖర్, గిరిరాజు వెంకటయ్య, సీనియర్ నాయకులు సిరిగిరి సాగర్, మైలారం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్‌లో పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

- నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కోసం చర్యలు
- రెండు ఫీడర్ల పరిధిలో అంతరాయం చోటుచేసుకోనున్న సరఫరా నిలిపివేత
- వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి

ఉప్పల్, జూలై 3 (మీడియా టుడే ప్రతినిధి): నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో జూలై 4న ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉప్పల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు చెందిన రాఘవేంద్ర కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో శ్రీగిరి కాలనీ, సాయిరామ్‌నగర్, బిర్లపగడ్డ, బ్యాంక్ కాలనీ, ధర్మపురి కాలనీ, ప్రశాంత్‌నగర్, రాఘవేంద్ర కాలనీ, ఈస్ట్ కల్యాణ్‌పురి తదితర ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అలాగే ఉప్పల్ కల్స్ సబ్‌స్టేషన్‌కు చెందిన స్వరూప్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో దక్షిణ స్వరూప్‌నగర్, కేకేఆర్ గార్డెన్ లేన్, గాంధీనగర్, అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఉప్పల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఎం. నిఖిల్ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూలై 03



ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని 31వ వార్డులో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్డు, డ్రైనేజ్ పనుల శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి రోఫాక్, 31వ వార్డు కౌన్సిలర్ రషీదల్ హక్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం అదే వార్డులో నిరుపేద కుటుంబాలకు చెందిన నాసియా (భర్త అబ్దుల్ మజీద్), సమీనా పర్వీన్ (భర్త అబ్దుల్ ఆరిఫ్) లకు మంజూరైన రెండు ఇందిరమ్మ ఇండ్లను నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుతుందని, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, 33వ వార్డ్ కౌన్సిలర్ మెహబూబ్, 2వ వార్డు కౌన్సిలర్ నియామత్, కాంగ్రెస్ నాయకులు రఫీ, అల్తాఫ్, రజాక్, అజ్జు, దస్తగిరి, మోసిన్, సుభాష్, కమర్, అలీం, మరియు స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ-పెట్టీ కేసుల్లో 26 మందికి జరిమానా

- ఉప్పల్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు
- బహిరంగంగా మద్యం సేవించడం, గొడవలపై చర్యలు
- చిన్న కారణాలతో కేసుల్లో చిక్కుకోవద్దని సూచన



ఉప్పల్, జూలై 3 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు పాల్పడడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నమోదైన 44 ఈ-పెట్టీ కేసుల్లో 26 మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరిచి జరిమానాలు విధింపజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ పోలీసులు మాట్లాడుతూ, చిన్నచిన్న కారణాలతో గొడవలకు పాల్పడి కేసుల్లో చిక్కుకుని భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని సూచించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు మధ్యాహ్న భోజనము ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 3 తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ నిన్నటి రోజు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఇవ్వాలని నిర్ణయించడాలన్ని వెంటనే ఉప సంహరించుకోవాలి. పీ ఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఎల్. మల్లా రెడ్డి రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు మధ్యాహ్నం భోజనం మరియు ఉదయం టిఫిన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ప్రకటించడం అంత సబబు కాదని శుక్రవారం రోజు మెదక్ లో మాట్లాడుతూ ఎల్ మల్లారెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో విద్యా అభ్యసించిన పట్ల వారికిన్యాయమైన భోజనం పేద విద్యార్థులకు ఇవ్వాలి. అని అందుకోసం వీలవీ ఏజెన్సీ గౌరవ వేతనం 10,000 పెంచాలని ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలోమార్కెట్ గుడ్డు ధర 8/- ఉంది. ప్రభుత్వం 6/- మాత్రమే చెల్లిస్తుందని, ఒక్కో విద్యార్థికి 15/-చెల్లి చెల్లించాలని వాళ్ల నిత్యవసర ధరలు పెంచినప్పుడే నాణ్యమైన భోజనాన్ని అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. వీలవీ పెండింగ్ బిల్స్ చెల్లింపులు నెలలు తరబడి ఆలస్యం చేస్తూ, ఏజెన్సీ వారికి సకాలంలో డబ్బులు రాకపోతే సరైన వంట చేయలేరు అని క్యాబినెట్ తీసుకున్న ఈ నిర్ణయం సమాజం లో ఉపాధ్యాయులను పలచన చేయాలని అనేభావనకలుగుతుందని. కేబినెట్ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, ప్రభుత్వ వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి అని ప్రభుత్వం చెల్లించే ప్రతి పైసా పేద విద్యార్థులకు అందాలి అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు రాజేందర్ రెడ్డి, త్యార్ల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జూలై 5న భువనగిరిలో సామాజిక న్యాయ సమరభేరీ

### భూమి కోసం వీర తెలంగాణ - అస్తిత్వం కోసం ప్రత్యేక తెలంగాణ

### అధికారం కోసం సామాజిక తెలంగాణ

### భువనగిరి నుంచే సామాజిక తెలంగాణ పోరాటానికి శంఖారావం వట్టే జానయ్య యాదవ్



మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అసలు పోరాటం రాజ్యాధికారం కోసం జరుగుతున్న పోరాటమేనని, ఆ పోరాటానికి చారిత్రక ఆరంభంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జూలై 5న భువనగిరిలో "సామాజిక న్యాయ సమరభేరీ" బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సభ నిర్వహణ బాధ్యులు వట్టే జానయ్య యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "భూమి కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది. అస్తిత్వం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగింది. ఇప్పుడు అధికారం కోసం సామాజిక తెలంగాణ ఉద్యమం ప్రారంభమవుతోంది" అని అన్నారు. భువనగిరి గడ్డపై అమర గాయని బెల్లి లలిత త్యాగస్ఫూర్తి, సూర్యాపేటకు చెందిన అమరుడు మారోజు వీరన్న పోరాట వారసత్వానికి, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో అమరవీరుల త్యాగాలకు సాక్షిగా సామాజిక తెలంగాణ ఉద్యమానికి ఇదే నాంది పలుకుతున్నామని ఆయన పేర్కొన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి బడుగు బలహీన వర్గాల నాయకులు తమ రక్తాన్ని ధారపోసి భూమి కోసం పోరాడారని, ఆ పోరాటం భూస్వామ్య వ్యవస్థకు సవాల్ విసిరి పీడిత ప్రజలకు విముక్తి మార్గాన్ని చూపిందని అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ ఆచారితో పాటు వేలాది మంది యువకులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆత్మబలిదానాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావానికి సిద్ధాంత దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ కూడా బడుగు బలహీన వర్గాల నుంచే ఎదిగిన మహనీయుడని పేర్కొంటూ, ఆయన చూపిన సామాజిక న్యాయ మార్గంలోనే ఇప్పుడు సామాజిక తెలంగాణ నిర్మాణ యాత్ర ప్రారంభమవుతోందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా, ప్రజాస్వామ్యం పేరుతో బడుగు బలహీన వర్గాలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించారని విమర్శించారు. దేశ సంపదను సృష్టించే శ్రమజీవులు అధికారానికి మాత్రం దూరంగా ఉంచబడ్డారని, ఈ అన్యాయానికి ముగింపు పలికే సమయం వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న రాజకీయ, సామాజిక సమానత్వాన్ని సాధించాలంటే జనాభాకు తగిన అధికార వాటా తప్పనిసరిగా రావాలని, అదే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉద్యమ లక్ష్యమని స్పష్టం చేశారు. భువనగిరి సభ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ సభపై విశేష చర్చ జరుగుతోందని చెప్పారు. తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బడుగు, బలహీన, బహుజన వర్గాల ప్రజలు దరూ ఈ సభకు భారీ సంఖ్యలో హాజరై "ఆత్మగౌరవం కోసం అధికారంలో వాటా కోసం సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం"తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. "భూమి కోసం పోరాడిన వీర తెలంగాణ ఇకు వారసులం. అస్తిత్వం కోసం సాధించుకున్న ప్రత్యేక తెలంగాణకు సంరక్షకులం. ఇప్పుడు అధికారం కోసం సామా జిక తెలంగాణను నిర్మించడం మన చారిత్రక బాధ్యత" అని వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేముల వాడ మదనమోహన్ చారి, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతకింది ఉష రాణి, కోట్ల వాసు దేవ్, మీనా, శాలిని సౌభాగ్య, వెంకటేశ్వర్లు, బిక్షపతి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న ఇక లేరు

- అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ లో మృతి
- ప్రజా గాయకుడికి పలువురు ప్రముఖుల నివాళులు
- నాగన్న మృతి విప్లవోద్యమానికి తీరని లోటు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : అరుణోదయ నాగన్న ఇక లేరు అంటే విప్లవోద్యమం, విప్లవ సాంస్కృతికోద్యమం నమ్మలేకపోతోంది. ప్రజాకళాకారుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాలనాగయ్య (నాగన్న) (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం స్పర్శ ఆసుపత్రిలో కన్ను మూశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన కుటుంబం మొత్తం విప్లవోద్యమం, కళారంగానికి అంకితం అయ్యింది. ఆయన ఏభై ఏళ్ళ పాటు విప్లవ కళారంగానికి సేవలు అందించారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ ఏర్పాటులోనూ, విస్తృతి పరచడంలో చాలా కీలక పాత్ర నిర్వహించారు. ముఖ్యంగా విప్లవ గేయాలు, బుర్రకథలు, సాంస్కృతిక ప్రదర్శనలకు బాధ్యత వహించడమే కాక, ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను పాటలుగా రాసి స్వయంగా పాడారు. ఆయన ఖమ్మం జిల్లా తిర్మలాయ పాలెం మండలం రాజారం గ్రామంలో జన్మించారు. పేద గీత కార్మిక కుటుంబంలో జన్మించి గోదావరిలోయ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. గిరిజనులపోడు భూముల సమస్య, యూగానిక ఆకు పోరాటం, సారా వ్యతిరేక పోరాటంలో పాటు తెలంగాణ ఉద్యమంలో ధూంధాంలలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడంలో తోడ్పడ్డారు. రైతుకూలీ, కార్మికుల ఉద్యమాలతో మమేకం అయిపోరాడారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ సారధిగా వందలాది కళాకారులకు డప్పు నృత్యం, పాటలు శిక్షణ శిబిరాలు, నృత్యరూపకం అనేకం ఆయన నిర్వహించారు. ఎమర్జెన్సీ సమయంలో మధ్యప్రదేశ్‌ని ధిక్కరించి విప్లవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనేకసార్లు అరెస్టు చేయబడి చిత్రహింసలు, నిర్బంధాలను చవిచూశారు. కుటుంబం మొత్తాన్ని విప్లవ కళారంగంకు అంకితం చేసిన త్యాగశీలి. ఆయనకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ వినమ్రమైన నివాళి అర్పిస్తుంది. ఆయన మృత దేహాన్ని సందర్శకుల కోసం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత అక్కడనుండి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయానికి తీసుకువచ్చి ఉంచారు. సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయానికి తీసుకొచ్చి సందర్శనార్థం ఉంచారు. శనివారం రోజు ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగిస్తారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లాకార్యదర్శి బండారి ఐలయ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, విప్లవ కుమార్, రాష్ట్ర న్యూడెమోక్రసీ కార్యదర్శి పోటు సూర్యం, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గుర్రంఅచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాలమహానాడు గంటేటి వీరభద్రం, సామాజిక కార్యకర్తలు స్పర్శ భాస్కర్, దేవి రెడ్డి విజయ్, రచయిత, కవి జల్లరస్తు లు ఎన్. తిర్మల్, కట్టకోల చిన నరసయ్య, జర్నలిస్ట్ సంఘం నేత చిర్రా రవి, శ్రీనివాస్ తదితరులు నాగన్న భౌతికకాయం సందర్శించి విప్లవ జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు, సిపిఎంఎల్ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ అరుణోదయ నాగన్న లేని లోటు విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. నాగన్న ప్రజా ఉద్యమాలకు చేసినట్టు సేవలను వారు కొనియాడారు. నాగన్న ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ఉద్యమంలో ముందుండి పోరాడటమే అని వారు పేర్కొన్నారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో షీల్డ్ టెండర్లు నిర్వహణ



వలిగొండ మీడియా టుడే జూలై : 03 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం టెండర్లు నిర్వహించిన షీల్డ్ టెండర్లను సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ నల్లగొండ గారిచే డిప్యూటీ చేయబడిన యాదాద్రి భువనగిరి జిల్లా పడమటి సోమవారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ టెండర్ల ప్రక్రియ నిర్వహించడం జరిగినదని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య తెలిపారు. శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి కొండపై 2026 - 27 సంవత్సరమునకు గాను నిర్వహించిన టెండర్లలో టెండర్ దారులు పాల్గొని ఈ క్రింది టెండర్లను శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత సామాగ్రి హక్కును 5,25,000/-రూపాయలకు శెట్టి శోభారాణి ఈ టెండర్లను దక్కించుకున్నారు. గతంలో ఈ టెండర్ కు (5,00,000/-) రూపాయలు, బొమ్మలు, క్యాసెట్లు, మహిహారం అమ్ముకొను హక్కును నాయిని దయాకర్ రెడ్డి 11,94,009/-రూపాయలకు గతంలో (11,68,637/-) టెండర్ ద్వారా దక్కించుకున్నారు. వాహన పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు, వాహనాల టోల్ గేట్ (మేకల బండ వద్ద) వసూలు చేసుకునే హక్కు, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు, పూలు, పూల దండలు అమ్ముకునే హక్కు టెండర్లు వాయిదా వేయబడినవని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ టెండర్లను డిప్యూటీ చేయబడిన ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించడం జరిగినది. వాయిదా వేయబడిన టెండర్లను త్వరలో తెలియజేయబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టెండర్ దారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి

### పాత పోలీస్ స్టేషన్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే యోచన



**నారాయణఖేడ్, జూలై 3:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం కల్హేర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులపై అధ్యాపకులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, అవసరమైన వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కల్హేర్ మండల కేంద్రంలోని ఖాళీగా ఉన్న పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. స్థానిక యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉపయోగపడేలా ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్న ఆయన, దీనికి సంబంధించిన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచిస్తామని చెప్పారు. విద్యాభివృద్ధి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.65లక్షల 89వేలు :ఆలయ ఈఓ వీరేశం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై03:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ హుండీనీ శుక్రవారం గోకుల్ షెడ్ లో లెక్కించినట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖమెదక్ జిల్లా ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వెల్లడించారు..శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వ హించామన్నారు. 77 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 65 లక్షల 89 వేల 200 రూపాయలు,మిశ్రమ బంగారం 000.038.000 గ్రాములు, మిశ్రమ వెండి 001.230.000 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,సాయిబాబా, నరేశ్,మహేష్,యాదగిరి, దీపక్ రెడ్డి,బలరాం, తదితరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# 10వ వార్డులో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఓ ఇంటిలో చెలరేగిన మంటలు

### తక్షణమే స్పందించి మంటలను అర్పించిన కౌన్సిలర్ షేక్ ఏజాస్



**ఎడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 03**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో శుక్రవారం అకస్మాత్తుగా విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఓ ఇంటిలో మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ 10వ వార్డు స్థానిక కౌన్సిలర్ షేక్ ఏజాస్ తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది షాక్ సర్క్యూట్ కు గురైన ఇంటి వద్దకు చేరుకొని మంటలను ఆర్పారు. షాక్ సర్క్యూట్ చోటు చేసుకుందని సమాచారం అందించిన వెంటనే సకాలంలో స్పందించిన కౌన్సిలర్ షేక్ ఏజాస్ తో పాటు అగ్నిమాపక సిబ్బందికి 10వ వార్డు ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన చికెన్ సప్లై మా లక్ష్యం




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:** పట్టణంలోని వన్ టౌన్ ప్రాంతంలో ఉన్న మన హెచ్ కె బి ఎన్ చికెన్ సెంటర్ నాణ్యతకు మారుపేరు అని యజమాని ఇనాయత్ ఫర్హాన్ తెలియజేశారు. గత రెండు మూడు రోజుల నుండి తమ చికెన్ సప్లై గురించి కొంతమంది కుట్ర దారులు అనవసరమైన ఆరోపణలు చేస్తూ మా వ్యాపారాన్ని నష్టపరచాలని చూస్తున్నారు. ప్రత్యేకంగా మేము స్నేహ కంపెనీ యొక్క కోళ్ళని ఉపయోగించి స్వచ్ఛమైన మరియు నాణ్యమైన చికెను అందిస్తున్నామని తెలియజేశారు. షాద్నగర్ దగ్గర కొందరు మా యొక్క స్వచ్ఛమైన చికెన్ సప్లై ని అడ్డుకొని వివిధ రకాలుగా రభస చేశారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీసులు మా యొక్క సప్లై ని పరీక్షించి నాణ్యమైనవిగా నిర్ధారించారు. మా వ్యాపారాన్ని దెబ్బతీయాలని పనిగట్టుకొని స్నేహా కంపెనీకి చెందిన కోళ్ళని నాణ్యత లేనివిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యమైన సరుకుని ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్నామని యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఎన్నికల విధుల్లో జోక్యం సర్పంచ్‌పై చర్యలు కోరిన బీఎల్‌వోలు"

### అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎల్‌వోల నిరసన

### ఆర్డీవోకు వినతిపత్రం.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**అనంతగిరి జూలై 3 మీడియా టుడే -:** ఎస్ఐఆర్ విధుల్లో భద్రత కల్పించాలని విజ్ఞప్తిఅనంతగిరి: మండలంలోని పాలారం తండా బీఎల్‌వో భూక్య విజయ విధుల నిర్వహణలో గ్రామ సర్పంచ్ భూక్య నారాయణ ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ బీఎల్‌వోలు శుక్రవారం అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేసి, ఎన్నికల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) విధుల్లో ఉన్న బీఎల్‌వోలను బెదిరించడం, దుర్భాషలాడడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విధుల్లో ఉన్న ఉద్యోగులను వేధించే వారిపై ఎన్నికల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, అవసరమైతే నాన్‌బెయిలబుల్ కేసులు కూడా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీఎల్‌వోలు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా విధులు నిర్వర్తించేలా రక్షణ కల్పించి, పాలారం తండా సర్పంచ్ భూక్య నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలునార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో దుకాణాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలుఅనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉర్కొండపేట దేవస్థాన పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి



మీడియా టుడే **కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి** జులై 03 ముఖ్యమంత్రి భద్రతా బృందంతో కలిసి ఏఎస్ఎల్ నిర్వహణ ట్రాఫిక్, భద్రత, పార్కింగ్, వైద్య సేవలపై సమగ్ర సమీక్ష, అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఉర్కొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్, ఆలయ ప్రాంగణం, ముఖ్యమంత్రి సభా వేదిక, ప్రజల రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, కాన్వాయ్ ప్రయాణ మార్గం, భద్రతా పాయింట్లను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రతా విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని శాఖల వారీగా సమీక్షించారు. ముఖ్యమంత్రి ప్రయాణ మార్గం నుంచి కార్యక్రమం ముగిసే వరకు అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాల మోహరింపు, అగ్నిమాపక సన్నద్ధత, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, కమ్యూనికేషన్ వ్యవస్థ, ప్రజా రద్దీ నియంత్రణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,.... ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి శాఖకు బాధ్యతలు అప్పగించామని, భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేదని, ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, చిన్నచిన్న అంశాలను కూడా విస్మరించకుండా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ..., ముఖ్యమంత్రి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాన్వాయ్ ప్రయాణించే మార్గమంతా పటిష్ట భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగం తరపున అదనపు ఎస్పీ చి. వాసుదేవ రెడ్డి, డీఎస్పీలు ఎ. శ్రీధర్ రెడ్డి, డి. కృష్ణ ఏఎస్ఎల్‌లో పాల్గొని స్థానిక యంత్రాంగంతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రణాళికను అమలు చేసే విధానంపై సంబంధిత అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అరుణా రెడ్డి, దేవ సహాయం, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, ఆర్ అండ్ బీ, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, ఆలయ ఈవోతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా డిజిటలైజేషన్ నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలి

### వెలమలపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 3):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని వెలమలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 20వ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ చనమనోని మల్లేష్ ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నింపిన దరఖాస్తుల స్వీకరణ, వివరాల ధ్రువీకరణ, డిజిటలైజేషన్ తదితర కార్యక్రమాల పురోగతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామంలో 348 మంది ఓటర్లకు 100% పంపిణీ చేసినట్లు ఐదుగురి ఓటర్ల వివరాలను ఆన్లైన్ ప్రక్రియలు నమోదు చేసినట్లు తెలిపారు. వంగూరు మండల పరిధిలో ఉన్న 33,395 మంది ఓటర్లకు గాను ఇప్పటివరకు 90% పంపిణీ ప్రక్రియ పూర్తి చేసినట్లు తాహసిల్దార్ కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్‌వైజర్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని ఒక్క ఇంటిని కూడా వదిలిపెట్టకుండా సమగ్ర సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ప్రతి అధికారిపై ఉన్న బాధ్యత అని అన్నారు. గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిస్థాయిలో ముగించి, ఓటర్లు నింపిన ఫారాలను నిర్ణీత గడువులోగా తిరిగి స్వీకరించాలని సూచించారు. అనంతరం వాటిలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటరు వివరాల నమోదు సమయంలో పేర్లు, చిరునామాలు, వయస్సు, కుటుంబ సభ్యుల వివరాలు, అవసరమైన గుర్తింపు పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, చిన్నపాటి తప్పిదాలు కూడా భవిష్యత్తులో సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటి వద్ద అందుబాటులో లేని ఓటర్లను మరోసారి సంప్రదించి వారి నుంచి ఫారాలు స్వీకరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్‌వోలు వారికి సహాయం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బూత్ పరిధిలో రోజువారీ పురోగతిని సూపర్‌వైజర్లు



నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలు, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియకు సంబంధించిన రికార్డులు, ఫారాల నిర్వహణ, డిజిటల్ నమోదు విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, అధికారులకు అవసరమైన సూచనలు చేస్తూ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, వంగూరు తాహసిల్దార్ మురళీమోహన్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంపు, మౌలిక సౌకర్యాల కల్పనపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 3**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్యతో కలిసి మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతులు, విద్యార్థుల (ఎన్రోల్మెంట్ )నమోదు, పదో తరగతి ఫలితాల మెరుగుదలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ తగ్గుముఖం పట్టకుండా, ఎన్రోల్మెంట్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్ హాజరును పక్కాగా నమోదు చేయాలని, ఈ ప్రక్రియపై ఎంఈఓలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు కల్పించిన గ్యాస్ కనెక్షన్లు సహా తదితర సౌకర్యాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ పై కాకుండా కట్టెల పొయ్యి పై వండుతున్నట్లు కనిపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అలాగే యూ డైస్ పోర్టల్లో వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు, పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతుల సమాచారాన్ని అప్డేట్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలబాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అవసరమైన వాటికి పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లిష్ వంటి సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచేలా నాణ్యమైన అధ్యయన సామగ్రిని సిద్ధం చేయాలని సూచించారు. గతేడాది గణితంలో విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించేందుకు రూపొందించిన పుస్తకం మాదిరి, ఏడాది కూడా సైన్స్, ఇంగ్లిష్ లో ప్రత్యేక పుస్తకాలను రూపొందించి విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్9 ఆదర్శ్ సురభి సూచించారు. సమావేశంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

### నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో దుకాణాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

### అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి

### హవెలిఘనపూర్ ఎస్సై సత్యనారాయణ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 3**

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా నివారణలో భాగంగా హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో గ్రామంలోని హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హవేళీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .దుకాణదారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను విక్రయించవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, జిల్లాలో ఇటువంటి




ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ పాల్గొన్నారు.

## మర్కుక్ లో ఘనంగా నాభిశిల ప్రతిష్ట మహోత్సవం

### నాభిశిల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

**మర్కుక్ జులై 3 మీడియాట్ టుడే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ నియమ నిష్ఠలతో మరియు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మూడు రోజులుగా వేదమంత్రాలు నడుమ సాగుతున్న ఈ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికత ను తీసుకువచ్చింది అన్నారు . అమ్మవారి ఆశీస్సులతో గ్రామం ఎప్పుడు పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలోమర్కుక్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి, మరియు గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం మరియు ఉపసర్పంచ్ సాయిని మహేష్ , వార్డు సభ్యులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గడిపల్లి భాస్కర్ సీనియర్ నాయకులు రమేష్ గుప్తా మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి,మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు కుంట సత్యం ముదిరాజ్, పాలె మహేందర్, రాజు ముదిరాజ్, బోయిని కుమార్, తుమ్మ ఐలయ్య ,అంజిరెడ్డి, సాయికుమార్, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### మొక్కా బిక్షపతి

**నడిగూడెం, జూలై 03(మీడియా టుడే)-:**



మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మొక్క బిక్షపతి అన్నారు. గురువారం నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మొక్క బిక్షపతిని ఎన్నిక చేస్తూ తెలంగాణ పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.2028 వచ్చే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని పార్టీలో అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడుకి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నడిగూడెం, జూలై 03(మీడియా టుడే)-:**



సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాగిత రామచంద్రపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య అన్నారు. మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం ను వైద్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో మాస్ డ్రై డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు వర్షాకాలం వచ్చే వ్యాధులు డయేరియా, మలేరియా, బోధకాలు (ఫైలేరియా), చికెన్ గునియా,డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పూలకుండీలు ,పాత టైర్లు ,కూలర్లు నీరు లేకుండా చూసుకోవాలి,ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, ఉమారాణి,పంచాయితీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా విశ్రాంత వైద్యులకు ఘన సన్మానం -- అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల పంపిణీ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 03**




పిట్లం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా విశ్రాంత వైద్యులు డాక్టర్ సుందర్ రాజ్, డాక్టర్ శంకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి వైద్య సేవలను కొనియాడుతూ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు .అనంతరం పిట్లం అంగన్వాడీ కేంద్రానికి లయన్స్ క్లబ్ తరఫున కుర్చీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవీసింగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ టీచర్, కోశాధికారి బాలు, జోన్ చైర్మన్ నారాయణ, డిస్ట్రిక్ట్ చైర్మన్ వేణుగోపాల్, కిషన్, సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నిరసన

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 3 న్యూస్,**



ఎంబీటీ అధ్యక్షుడు అంజద్ ఉల్లా ఖాన్ సవాలకు నిరసనగా ఈరోజు అందెల శ్రీరాములు అన్నగారు ఆయన నివాసానికి బయలుదేరుతుండగా పోలీసులు అరెస్టు చేసి, ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలియకుండా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు .అందెల శ్రీరాములు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా బాలాపూర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపడుతున్నారు.

## రాంనగర్ పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 3):**



అచ్చంపేట పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి శ్రీనివాసమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించి విద్యార్థుల్లో గుణాత్మక విద్య పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలని సూచించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ మధ్యాహ్నం భోజనం నాణ్యత పై ఆయన అరా తీశారు.

# అక్రమంగా గంజాయి కలిగి ఉండి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

### యువతను డ్రగ్స్ బారిన పడకుండా రక్షించడానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కట్టుబడి ఉంది

### ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, భవానీ నగర్ పి.ఎస్




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 03:**
భవానీ నగర్ పోలీసులు ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్ట్ చేశారు; 2.334 కిలోల గంజాయి, నగదు, వాహనం మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న నిరంతర నిఘాలో భాగంగా, భవానీ నగర్ పోలీసులు మరియు చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా అక్రమంగా గంజాయిని కలిగి ఉండి, రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను విజయవంతంగా పట్టుకున్నారు. భవానీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎన్.డి.పి.ఎస్ (చీణూా) యాక్ట్ కింద కేసు నమోదైంది. నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కేసులో మాదకద్రవ్యాలను సరఫరా చేసిన ప్రధాన నిందితుడిని (ాబజూాజూాశ్రీఅవతీ) పట్టుకోవడానికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఘటన వివరాలు: నమ్మదగిన సమాచారం ప్రకారం.. 02.07.2026 నాడు భవానీ నగర్ పోలీసులు మరియు చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కలిసి భవానీ నగర్ పరిధిలోని తలాబ్‌కట్ట, రైల్వే ట్రాక్ పక్కన ఉన్న రోడ్ నంబర్ 0 వద్ద సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. సాయంత్రం 16:10 గంటల సమయంలో, నంబర్ ప్లేట్ లేని ఎరుపు రంగు హోండా యాక్టివాపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, ఎన్.డి.పి.ఎస్ చట్టం ప్రకారం చట్టపరమైన నిబంధనలను అనుసరించి తనిఖీ చేయగా వారి వద్ద 2.334 కిలోల గంజాయి లభించింది. పాతబస్తీ ప్రాంతంలోని అవసరమున్న వినియోగదారులకు విక్రయించడానికి వారు ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్లు తేలింది. స్వాధీనం చేసుకున్న 2.334 కిలోల గంజాయి మొత్తం విలువ సుమారు ?54,900/- ఉంటుంది.దర్యాప్తు: నిందితులు స్థానిక వినియోగదారుల కోసం చిన్న చిన్న ప్యాకెట్లను సిద్ధం చేసి గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు అందిన ఖచ్చితమైన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రాథమిక విచారణలో నిందితులు ఈ గంజాయిని మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుండి ఒక సప్లయర్ ద్వారా సేకరించి, ఇక్కడ పంపిణీ చేయడానికి హైదరాబాద్ తీసుకువచ్చినట్లు వెల్లడైంది. నిందితులు దీనిని చిన్న ప్యాకెట్లుగా చేసి, స్థానిక వినియోగదారులకు విక్రయించడం ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించాలని భావించారు. నిందితులు క్రమం తప్పకుండా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతూ, స్థానిక అలవాటుపడిన వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తులో స్పష్టమైంది. ఈ డ్రగ్ సప్లై నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న ప్రధాన సప్లయర్‌ను మరియు ఇతరులను గుర్తించి పట్టుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది.అరెస్టయిన నిందితుల వివరాలు:1. మహ్మద్ నశీర్ అలియాస్ చాకు నశీర్ అలియాస్ ఛోటీ చాకు (వయస్సు: 43 సంవత్సరాలు): భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్. ఇతను గతంలో గంజాయి అక్రమ రవాణా, ఆర్మ్స్ యాక్ట్, మరియు దొంగతనాలకు సంబంధించి 20 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.2. మహ్మద్ మెహరాజ్ అలీ అలియాస్ ఆమేర్ (వయస్సు: 24 సంవత్సరాలు): ఇతను కూడా గతంలో గోపాల్‌పురం పోలీస్ స్టేషన్ మరియు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.స్వాధీనం చేసుకున్న సొత్తు:లి 2.334 కిలోల గంజాయిలి గంజాయి ఉన్న 05 చిన్న ప్యాకెట్లులి 06 ఖాళీ జిప్ లాక్ కవర్లులి ?6,000/- నగదులి నంబర్ ప్లేట్ లేని ఒక ఎరుపు రంగు హోండా యాక్టివా వాహనం ఒక నోకియా కీప్యాడ్ మొబైల్ ఫోన్ ఒక శామ్‌సంగ్ ూ22 అల్ట్రా మొబైల్ ఫోన్ప్రజా విజ్ఞప్తి (ూబఎశ్రీఙఎ ాంఙఐంశీతీఎ):లి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వ్యవస్థీకృత నేరాల పట్ల హైదరాబాద్ సిటీ పోలీస్ 'జీరో టాలరెన్స్' (సహించేది లేదు) విధానాన్ని అనుసరిస్తుంది.లి మాదకద్రవ్యాల విక్రయం, రవాణా లేదా కలిగి ఉన్న వ్యక్తులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. పౌరులు తమ ప్రాంతాలలో మాదకద్రవ్యాల రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే 100/112 నంబర్లకు డయల్ చేయడం ద్వారా గానీ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించడం ద్వారా గానీ నివేదించాల్సిందిగా కోరుతున్నాము.మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించడానికి మరియు సమాజాన్ని, ముఖ్యంగా యువతను డ్రగ్స్ బారిన పడకుండా రక్షించడానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కట్టుబడి ఉంది. మాదకద్రవ్యాల రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వారందరిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

# మర్కుక్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

### బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్

### మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

**మర్కుక్ జులై 3 మీడియాటుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వేద పండితుల వేదమంత్రాల సమక్షంలో బొడ్రాయి ప్రతిష్ట చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ మరియు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో గ్రామం ఎల్లప్పుడూ పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో వెలగాలని భగవంతుని ప్రార్థించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని సస్యశ్యామలంచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రామచంద్రం మరియు గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం మరియు ఉపసర్పంచ్ సాయిని మహేష్ మరియు వార్డు సభ్యులు మరియు తలారి బిక్షపతి ముదిరాజ్, డాక్టర్ లింగ సత్యనారాయణ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు, ముదిరాజ్ లింగభాస్కర్ ముదిరాజ్ మరియు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కేంద్ర నిధుల కేటాయింపులో పన్నుల వసూళ్లే పనితీరుకు కొలమానం కాకూడదు

### - మంత్రి సీతక్ - ఆదివాసీ, గిరిజన, మారుమూల, వెనుకబడిన జీపీలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి

### స్థానిక అవసరాల కోసం అన్‌టైడ్ గ్రాంట్లను కొనసాగించాలి

### 16వ ఆర్థిక సంఘం జాతీయ వర్క్‌షాప్‌లో తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 03:**
16వ ఆర్థిక సంఘం ప్రతిపాదించిన పనితీరు ఆధారిత గ్రాంట్లు, ఓన్ సోర్స్ రెవిన్యూ వంటి నిబంధనల్లో ఆదివాసి, గిరిజన, షెడ్యూల్డ్ ప్రాంతాలు, వెనుకబడిన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క కోరారు. గ్రామ పంచాయతీల పనితీరును కేవలం పన్నుల వసూళ్లతోనే అంచనా వేయకుండా, ప్రజలకు అందిస్తున్న సేవలు, పారిశుధ్యం, పారదర్శకత, డిజిటల్ పాలన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.16వ ఆర్థిక సంఘం గ్రామీణ స్థానిక సంస్థల సిఫార్సులపై కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయాలను వివరించారు. స్పెషల్ సీఎస్ దానకిషోర్ తో పాటు ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...జీపీలకు పనితీరు ఆధారిత గ్రాంట్లను తెలంగాణ ప్రభుత్వం స్వాగతిస్తోందని, అయితే ఆదాయ సామర్థ్యం తక్కువగా ఉన్న ఆదివాసీ, గిరిజన, మారుమూల ప్రాంతాల గ్రామ పంచాయతీలపై అదనపు పన్నుల భారం మోపే విధంగా నిబంధనలు ఉండకూడదన్నారు. అభివృద్ధిని ప్రజల ఆర్థిక స్థితితో ముడిపెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అనేక గ్రామ పంచాయతీల జనాభా చాలా తక్కువగా ఉండటంతో వాటి సొంత ఆదాయ వనరులు కూడా పరిమితంగానే ఉంటాయని తెలిపారు. అలాంటి ప్రాంతాలకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని, ఆదివాసీ, గిరిజన, షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మండల స్థాయి స్థానిక సంస్థలకు కూడా పనితీరు గ్రాంట్ల అర్హతలో వెసులుబాటు కల్పించాలని కోరారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల కారణంగా ఎన్నికలు జరగని 62 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులు నిలిపివేయడం వల్ల అక్కడి ప్రజలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల వల్ల ఎన్నికలు ఆలస్యమైన ప్రత్యేక పరిస్థితుల్లో నిధులు కొనసాగించేలా నిబంధనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి గ్రామ అవసరం భిన్నంగా ఉంటుందని, అందువల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభలు నిర్ణయాలు తీసుకునేలా అన్‌టైడ్ బేసిక్ గ్రాంట్లను తగిన స్థాయిలో కొనసాగించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. డిజిటల్ గవర్నెన్స్, ఈ-గ్రామ్ స్వరాజ్, పీఎఫ్ఎంఎస్ వంటి వ్యవస్థలను తెలంగాణ ప్రభుత్వం స్వాగతిస్తోందని... వాటి అమలుకు అవసరమైన శిక్షణ, సిబ్బంది, ఇంటర్నెట్ కనెక్టివిటీ, సాంకేతిక మౌలిక వసతులను మారుమూల గ్రామాల్లో కేంద్రం బలోపేతం చేయాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాలు, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో ప్రజా సేవలను అందచేసేందుకు అధిక వ్యయం అవుతున్నందున నిధుల కేటాయింపులో అలాంటి ప్రాంతాలకు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. బలమైన గ్రామ పంచాయతీలు, బలమైన రాష్ట్రాలు కలిసి బలమైన భారత నిర్మాణానికి పునాది వేస్తాయని మంత్రి సీతక్క అన్నారు. బలమైన గ్రామ పంచాయతీలు, బలమైన రాష్ట్రాలు కలిసి బలమైన భారత నిర్మాణానికి పునాది వేస్తాయని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాలంటే రాష్ట్రాలకు తగిన ఆర్థిక సామర్థ్యం ఉండాలని, సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను బలోపేతం చేస్తూనే పంచాయతీలను మరింత శక్తివంతం చేసే విధంగా 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

# సి.ఎం. మిడ్జిల్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ .రేవంత్ రెడ్డి నేడు (జులై 4 న) మిడ్జిల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం పరిశీలించారు. సి ఎం.పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి.జిల్లా కలెక్టర్ పర్యటన ఏర్పాట్లు హెలిప్యాడ్, విగ్రహాల నిర్మాణ పనులు, బహిరంగ సభ స్థలం వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ముందుగా జిల్లా కలెక్టర్ హెలిపాడ్ ను పరిశీలించారు. హెలిపాడ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్, మాజీ జడ్పీ చైర్మన్ దివంగత ధ్యాప గోపాల్ రెడ్డి విగ్రహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్నందున నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బహిరంగ సభ ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. సభ ప్రాంగణంలో వేదిక (డయాస్) ఏర్పాటు, సీటింగ్ ఏర్పాట్లు చేసి బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీసు శాఖ అధికారులు సభ ప్రాంగణంలో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లును చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి వి.ఐ.పి వాహనాల ప్రవేశ మార్గం, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు గ్రీన్ రూముల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డిప్యూటీ ఇంజినీర్ ఇన్ఫర్మేషన్ అధికారి సౌండ్ సిస్టమ్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు సభా ప్రాంగణంలో విద్యుత్ దీపాల ఏర్పాటు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు తగిన సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసి, సభకు హాజరయ్యే ప్రజలను నిర్ణీత సమయానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, రోడ్లు భావనల శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి సమస్యలకు తావు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైని సాయి శివాని, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఆర్.డి ఓ నవీన్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# ఎల్‌నినో ప్రభావంతో బలహీనపడిన నైరుతి రుతుపవనాలు

**రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి**

**- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ, జూలై 03 (మీడియా టుడే)-:** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో వ్యవసాయం ఒక పండుగలా మారిందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి నమోదైందని, భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఏడు రకాల సన్న వరిధాన్యాలకు బోనస్ కూడా కొనసాగుతోందని, ఈ చర్యల వల్ల రైతులకు మరింత మేలు జరుగుతుందని చెప్పారు. అయితే ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం తగ్గిందని రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయని, 2026 జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే సుమారు 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. ఇది ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత పొడి జూన్ నెలల్లో ఒకటిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణలో కూడా జూన్ నెలలో సుమారు 22 శాతం తక్కువ వర్షపాతం నమోదవడంతో పలు ప్రాంతాల్లో విత్తనాల విత్తడం ఆలస్యమైందన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఎక్కువ భాగం మహారాష్ట్రలో ఉండటంతో అక్కడ కూడా వర్షాలు తక్కువగా కురవడం వల్ల తెలంగాణకు గోదావరి జలాల ప్రవాహం ఆలస్యమవుతోందని మంత్రి వివరించారు. నీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, ఎండలను తట్టుకునే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని, ముందుగా తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అనంతరం సాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం తక్కువగా కొనసాగితే సమర్థవంతమైన నీటి నిర్వహణ ఎంతో కీలకమని చెప్పారు. వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పొడి



వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటూనే నీటి వినియోగంలో సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, రైతుల సహకారంతో ఎల్‌నినో సవాళ్లను అధిగమించి తెలంగాణ వ్యవసాయం అభివృద్ధి పథంలో కొనసాగుతుందనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా గడ్డిపల్లి గ్రామంలో రూ. 250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత పాఠశాల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. హుజూర్‌నగర్ పట్టణంలో రూ. 7.25 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, రూ. 4.50 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పనులను ఆయన పరిశీలించారు. అలాగే చిలుకూరు--జెర్రిపోతులగూడ మధ్య నిర్మించిన బీటీ రహదారిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

# ప్రభుత్వం భూములు పేద ప్రజలకు తిరిగి ఇవ్వండి



**భైంసా జులై 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :** గత ప్రభుత్వం వా లేగాం గ్రామానికి చెందిన నిరుపేద ప్రజలకు భూమిలేని వారికి సర్వే నంబర్ 130 కింద 28 ఎకరాల 32 గంటలు భూమి పంపిణీ చేశారు. తీసుకున్న వారు భూమిని సాగు చేస్తూ ఉన్నారు. అదే గ్రామానికి చెందిన నీరు పేద ప్రజలు కొందరు ప్రభుత్వం భూమి ఉన్న వాళ్ళకే భూమి పంపిణీ చేశారని వారు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆ పట్టాలు తొలిగించి నీరు పేద ప్రజలకు తిరిగి ఇవ్వండి అని భైంసా తహసీల్దార్ కు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు నుండి ఎటువంటి సమాధానం రాలేదని ప్రభుత్వం ఇచ్చిన అసైన్‌మెంట్ పట్టా భూములు అక్రమంగా కొందరు పట్టాలు చేసుకున్నారు అని పట్టాలు తొలిగించి నీరు పేద ప్రజలకు భూములు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం దేగాం గ్రామం ఆర్టీసీ బస్టాండ్ జాతీయ రహదారి వద్ద రాస్తారోకో చేశారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై సుప్రియ సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో మాట్లాడంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రఘురామ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం భైంసా తహసీల్దార్ బాధితులకు ఫోన్ లో మాట్లాడి వారం వారం రోజులలో మీ గ్రామంలో సర్వే నిర్వహించి అక్రమంగా జరిగిన పట్టాలను తొలగించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. జాతీయ రహదారి పైన సుమారు 30 నిమిషాలు ధర్నా చేయడంతో భారీ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : మంత్రి ఉత్తమ్.

**నడిగూడెం, జూలై 03(మీడియా టుడే)-:** కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ స్థానంలో నిలబెడతారని రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 20 కోట్ల రూపాయలు రూపాయలతో బరాఖత్ గూడెం నుండి మందడి నరసయ్య గూడెం వరకు నిర్మించిన డబల్ రోడ్డును కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలసి మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యం, రైతు భరోసా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తుందని తెలిపారు. కేఆర్సి పురం గ్రామ ప్రజలతో 30 ఏళ్లుగా ఉన్న అనుబంధాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అనటంతో గ్రామ ప్రజలు స్పందించి మీరు మమ్మల్ని కళ్ళల్లో పెట్టుకున్నారు. మేము మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటామని ఉత్తమ్ దంపతులకు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మొక్క బిక్షపతి మంత్రి ఉత్తమ్ దంపతులను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, నడిగూడెం కేశవాపురం,బృందావనపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,కంభంపాటి



సరిత , కోడిపుంజుల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరెడ్డి,చైతన్య,కె ఆర్ సి పురం పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్యా లింగారెడ్డి, తహసిల్దార్ మంగ,ఎంపీడీవో మల్సూర్ నాయక్, వివిధ శాఖల ప్రభుత్వా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడేజూలై 03:** విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రైవేటు భవనంలో కొనసాగుతుండటంతో మరుగుదొడ్ల సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారంతో నేరుగా పాఠశాలకు చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే భవనం యజమానిని పిలిపించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. విద్యార్థుల సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వెంటనే మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, స్నానాల కోసం నీటి నల్లాల ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులను ఇబ్బందులగు గురిచేస్తే సహించేది లేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గాంధీనగర్ వద్ద సమీకృత (ఇంటిగ్రేటెడ్) పాఠశాల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవిత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు ఉన్న సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సర్పంచ్ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై ప్రతి కార్యకర్తఅప్రమత్తంగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు

**నేలకొండపల్లి జూలై 3 మీడియా టుడే** గ్రామాలలో అధికారులు చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాల్గొని ఓట్లు కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు అన్నారు. శుక్రవారం స్థానిక నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్ పై పార్టీ బిఎల్ఏ లతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపియేతర పేదల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు ఓటర్ జాబితాలో తమ ఓట్లు ఉన్నాయో తొలగించబడ్డాయో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. బీజేపీ ఓట్ల గణనను వారికి అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. బిఎల్ ఏ లు అజాగ్రత్తగా ఉంటే ఓట్లు కొల్పేయే ప్రమాదం ఉందని తెలిపారు. బిఎల్ ఏలు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్వోలు ఓటర్లకు ఇచ్చిన ఫారాలను పూర్తి చేసి కావాల్సిన డాక్యుమెంట్లను జతచేసి ఓట్లు కోల్పోకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఓట్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని ప్రతి ఒక్క బిఎల్ఏ బూత్ ల్లో తిరుగుతూ ఎప్పటికప్పుడు ఓట్ల గణన చూసుకోవాలని అన్నారు. అనంతరం బిఎల్ ఏలకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు వేగినాటి లక్ష్మీనరసయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం జూలై 03 :** పాలకుర్తి మండలం,తొర్రూరు శిజేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పులి స్వర్ణ-రాజు,గోనె అనసూర్య-బుచ్చయ్య,పులి రేణుక-యాకయ్య,రాగేరు భాగ్యమ్మ-గుట్టయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించి,గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు, అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు 'కాటమయ్య రక్ష'కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**లిజనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే జూలై 03:** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల(గౌడ సోదరులు)రక్షణ కోసం ఉద్దేశించిన 'కాటమయ్య రక్ష'కిట్లను వివిధ జిల్లాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. పాలకుర్తి



మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దేవరుప్పుల మండల గీత కార్మికులకు 'కాటమయ్య రక్ష' కిట్లను దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కారు పోతుల యాదయ్య,లబ్ధిదారులు కారుపోతుల పాపయ్య,రాములు,రాజు ,మహేష్,సతీష్, మహేందర్,దర్గయ్య,ఆకుల వెంకటయ్య,లక్ష్మయ్య,బబ్బూరి కిష్టయ్య,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జెన్కో కానిస్టేబుల్ నిరుపేద మహిళకు చేయూత



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 3** గణపురం మండలం చెల్పూర్ కే టి పి పి జెన్కో కానిస్టేబుల్ మోతే భాను చందర్ అతని భార్య నవిత పుట్టినరోజు సందర్భంగా. చెల్పూర్ గ్రామం లో ఒక వితంతువు మహిళ ఆమె భర్త 12 సంవత్సరాల క్రితం మరణించడంతో, ఆమె ఒంటరిగానే జీవితాన్ని గడుపుతూ తన కుమారుడితో బ్రతుకుతుంది. ఆమె రోజూ కూలి పనులు చేస్తూ ఎంతో కష్టపడి తన ఒక్కగానొక్క కుమారుడిని పెంచి పెద్ద చేసింది. ప్రస్తుతం ఆ కుమారుడు పెయింటింగ్ పనులు చేస్తూ తల్లికి అండగా నిలుస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పని ఉన్న రోజే ఆదాయం పని లేని రోజు పస్తులుండుడే వారి పరిస్థితి అదిచూసి తల్లి--కొడుకులు ఎంతో కష్టంగా జీవనం సాగిస్తున్నారని తెలుసుకొని వారికి కొద్దిగా ఊరట అందించుడానికి మన హెల్ప్ టు నీడ్ గ్రూప్ వారు తమ వంతు సహాయంగా రేషన్ కిట్,లక్ష్మీస్ అమ్మ పౌండేషన్ వారు 25 కిలోల బియ్యం ను అందజేయడం జరిగింది. ఇతరులకు సహాయం చేయాలని నవిత కోరుకోవటం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే ఆమె సంకల్పం స్ఫూర్తిదాయకమని జెన్కో మిగతా కానిస్టేబుల్ తెలిపారు సహకారం అందించినందుకు హృదయపూర్వక ధన్యవదాలు తెలియజేశారు.

# నూతన సహకార సంఘం రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

**పిఏసీఎస్ చైర్మన్ బొలుసాని భీమ్ రెడ్డి ,ఎల్పటి అశోక్ కుమార్ వైస్ చైర్మన్**

**పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి**



**కుల్కచర్ల, (మీడియా టుడే) జులై 03** :నూతన సహకార సంఘం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు మండల కేంద్రములో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) నూతన పాలకవర్గం బొలుసాని భీమ్ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా,ఎల్పటి అశోక్ కుమార్ వైస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ,సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మాజి ఎంపిటిసి ఆనందం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బడంగ్ పేట్ సార్కిల్ నాదర్ గుల్ డివిజన్ బస్సు స్టాప్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అంబేద్కర్ నగర్ కాలనీ వచ్చే ప్రధాన రహదారి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 3 న్యూస్,** అట్లాగే ఫీర్ల కొట్టం కూరగాయల మార్కెట్ నుండి రోడ్డు కొటగాడ్డ నుండి మరో రహదారి ఈ అంబేద్కర్ నగర్ కాలనీకి ఉన్నట్టు వంటి మూడు రహదరుల నుండి నానా ఇబంది పడుతున్న కాలనీ వాసులు ఈరోడ్లకూమోక్షం ఎన్నాడో

# పాల దిగుబడి,మార్కెటింగ్,నాణ్యత పై ఉన్నతాధికారుల పరిశీలన

**మీడియా టుడే న్యూస్,గీసుకొండ, జూలై 03**



నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు సభ్యులు గీసుకొండ మండలం మరియాపురం, ఊకల్ గ్రామాలలో పర్యటించడం జరిగింది. మండలాన్ని విసిట్ చేయడం జరిగింది. గీసుగొండ మండలంలోని పశువులు పాల దిగుబడి మార్కెటింగ్ పాల నాణ్యత పై రైతుల వద్ద నుంచి సమాచారం సేకరించడం జరిగింది. రైతులు ఎటువంటి గేదలు పెంచుకోవడానికి ఇష్టపడుతున్నారు. తద్వారా ఇంత ఆదాయం వస్తుంది . లాంటి అంశాలను ఎన్డిడి సభ్యులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ డాక్టర్ రాజేశ్వరి సీనియర్ మేనేజర్ డాక్టర్ అరుణ్,అంజనా శేషు డిప్యూటీ మేనేజర్ డాక్టర్ రాజేశ్వరరావు సెర్ఫ్ డైరెక్టర్,డిఆర్డిఓ నాగ పద్మజా, ఏడిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఎం వరలక్ష్మి, ఏపిఎం సారయ్య , ప్రగతి మండల సమైక్య అధ్యక్షురాలు గట్టు రాధిక,ఏపిఎం ముక్కెర ఈశ్వరయ్య, సీసీలు సురేశ్,నర్సయ్య, శ్రీలత,మరియపురం సర్పంచ్ తిరుమల రెడ్డి అర్పిత రెడ్డి,దిలీప్ రెడ్డి,ఉప సర్పంచ్ శివ ప్రసాద్,వివో జ్యోతి,సంధ్య,వివో ఏలు జయలత, జ్యోతి,ఊకల్ ఉప సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శనివారం, జూలై 4, 2026

# ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## -ఎంఈఓ కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 3 :**
ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ లో అనుమతి లేకుండా ఉర్దూ బోధించిన ప్రిన్సిపల్ పై మరియు పాఠశాలపై ఆర్మూర్ ఎంఈఓ కి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించిన భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ నాయకులు భరత్ చంద్ర పాఠశాలలో తల్లిదండ్రుల లేదా ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల విద్యార్థులకు ఉర్దూ భాషను నేర్పించడం, కల్మ చదివించడం నమాజు చేయించడం పాఠశాల విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఆర్మూర్ ఎంఈఓ గత 15 సంవత్సరాలుగా ఒకే చోట పనిచేయడం ఎంఈఓ ని స్థాన చలనం చేయాలని ఈ పాఠశాల ప్రిన్సిపల్ అయిన అమీర్ ఖాన్ పై తక్షణంగా చట్టపరమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు ఇతర పాఠశాలలో జరగకుండా ఉండేవిధంగా చూడాలని అదేవిధంగా ఎంఈఓ పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, సీనియర్ నాయకులు జేస్సు అనిల్, ధ్యాగా ఉదయ్, విజయానంద్, అరే రాజేశ్వర్, పులి యుగంధర్, కలిగొట ప్రశాంత్, బిజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కిరణ్ యమాద్రి వంశీ తదితరులు పాల్గొన్నారు

# పిడిత జనం పిల్లన గ్రోవి నాగన్న గొంతుక నేడు మూగ బోయింది గడిపె మల్లేశ్

## టివి రెడియో జానపద గాయకులు ప్రగాఢ సంతాపం

**చిగురుమామిడి మండల రిపోర్టర్:మీడియా టుడే, జూలై 03 :**



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారాం గ్రామ ముద్దుబిడ్డ, తెలంగాణ విప్లవ గాయకుడు అరుణోదయ నాగన్న గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం కన్ను మూశారని హుస్నాబాద్ కు చెందిన టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ తెలిపారు.పాటలతో ప్రపంచాన్నే ఉర్రూతలూగించిన అన్న అమరుడురా మన రామనరసయ్యపాటతో యావత్ తెలంగాణ ప్రజలను ఏకం చేసిన నాగన్న గొంతుక నేడు మూగ బొయింది.చేను గట్ల మీద, ఉద్యమ బాటలో,జైలు గోడల మధ్య ఎక్కడ పిడన ఉంటే అక్కడ ఆయన పాట ఉండేదనిమీ పాట మాతోనే ఉంటుందని కల్లం నిండా గింజలున్న రైతన్న పల్లేం నిండ మెతుకులు లెవని రైతన్న గొసను గొంతేత్తి పాడిన నాగన్నా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నా గొప్ప విప్లవ నాయకులని గడిపె మల్లేశ్ గుర్తు చేశారు. అరుణోదయ నాగన్న మరణం ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు.ఈకార్య క్రమంలో సిని గేయ రచయితలు తెల్లం మురళి మధు,బొయిని సంపత్, అభ్యుదయ కవులు గులాబీల మల్లారెడ్డి, వొసుగుల సుధకర్,మేకల వీరన్న యాదవ్, వడ్డేపల్లి మల్లేశం,డాక్టర్ తైదల అంజయ్య,వరుకొలు కళా చందర్,పార్నంది రవిందర్,మండల జంపయ్య,గొస్కుల రమేష్, గాయకులు వేముగంటి స్వామి,పిట్టల తిరుపతి, నారోజు చంద్రమౌళి, గొల్లపల్లి రవిందర్, వలువొజు జగదీశ్వరాచారి,బత్తుల చంద్రమౌళి,బొలుమల్ల రాజమౌళి దుడ్డేల సమ్మయ్య,కొడముంజరవిందర్, బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్,గద్ద సంపత్,మంద రవి తదితరులు నాగన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు

# హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పోందిన అర్లెగూడెం వాసి

**చిలుకూరు జూలై 03(మీడియా టుడే ప్రతినిధి)-:**



చిలుకూరు మండలం అర్లెగూడెం గ్రామానికి చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న గువ్వల రమేష్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ప్రమోషన్ పొందిన గువ్వల రమేష్ కి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎస్పీ వెంట ఆర్.ఐ జానయ్య ఎఆర్ సిబ్బంది ఉన్నారు.హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పోందిన రమేష్ గ్రామ పెద్దలు,ప్రజలు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# ఆర్ఎంపి ప్రధమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ.

**భూపాలపల్లిమీడియా టుడే జూలై 3:**



జయశంకర్ భూపాల జిల్లా కేంద్రంలో శుక్రవారం డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నిబంధనలను అనుసరించిమాత్రమే ప్రధమ చికిత్స అందించాలని హెచ్చరించారు, హైవి ఫ్లూయిడ్స్, ఇంజక్షన్లుగాని వివిధ రకాలైనటువంటి యాంటీబయాటిక్స్ ఇవ్వరాదని సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని హెచ్చరించారు.నిబంధనలను అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.జిల్లా నందు గల ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశీలించాలని వైద్యాధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ సందీప్,డిడిఎం మధు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా కీతా వెంకన్న

**చిలుకూరు జూలై 03 (మీడియా టుడే)-:**



చిలుకూరు మండలం రామాపురం (కట్టకోమ్ముగూడెం) గ్రామానికి చెందిన కీతా వెంకన్నను కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండోసారి ఎంపిక చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మండలంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నేతలు అన్నారు. రెండోసారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారికి కీతావెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కీతా వెంకన్నను సన్మానించారు.

# కార్పొరేట్ పాఠశాలకుదీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి



**నేలకొండపల్లి జూలై3 మీడియా టుడే**
కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలను విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఎంఈఓ బాలిన చలపతిరావు అధ్యక్షతన జరిగింది. గత కొద్ది రోజుల క్రితం విద్యాశాఖతో జిల్లా కలెక్టర్ నిర్వహించిన రివ్యూ సమావేశంలో బడిబాటలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ టార్గెట్ మధ్యాహ్నం భోజన నిర్వహణ పాఠశాల పరిశుభ్రత తదితర వివరాలను ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాల కల్పనతో పాటు ప్రతి విద్యార్థికి పౌష్టికాహారాన్ని అందించేందుకు మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారాన్ని కూడా అందిస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులకు అందేలా, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం పెంచేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలు నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలలేమి విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో చేపట్టిన మధ్యాహ్నం భోజనం అల్పాహారం విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనతోపాటు విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో వాతావరణం కలుషితమవుతున్నందున విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి రమేష్, చెరువుమాదారం ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొడకండ్ల కాంగ్రెస్‌కు మళ్లీ సురేష్ నాయక్ సారథ్యం

. మరోసారి మండల అధ్యక్షుడిగా ఎంపిక..

. సురేష్ ను సన్మానించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై 03:**
కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సురేష్ నాయక్ మరో సారి బాధ్యతలు చేపట్టడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. పార్టీ అధిష్టానం, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో జరిగిన ఎంపికపై మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలకుర్తి క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరోసారి విశ్వాసం ఉంచి మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సురేష్ నాయక్ గత పదవీకాలంలో మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు . స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అనుకూల ఫలితాలు సాధించడంలో ఆయన నాయకత్వం కీలకమైందని పేర్కొన్నారు. ఆదే అంకితభావంతో రానున్న ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా సురేష్ నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సురేష్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ కార్యకర్తల సమూహం తో కొలహోలంగా మారింది కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# కలలు నేరవేరాలంటే చదువుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 3:**
కలలు నేరవేరాలంటే పిల్లలందరు చదువుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ అన్నారు. రాయికల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ కార్యదర్శి పాలెపు బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ 40 డేస్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సతీష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం గ్రామాలలో ఉన్న మాదిగ బిడ్డలందర్నీ చదివించాలని సూచించారు. కోరుకున్న కల నెరవేరాలంటే చదువు ఒక్కటే ముఖ్యము అని అన్నారు. అలాగే జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్పీఎస్ జెండ ఆవిష్కరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, కార్యదర్శి సంగెపు ముత్తు, సంయుక్త కార్యదర్శి బదినేపల్లి సురేష్, బొల్లె గంగాధర్, బొల్లె చిన్నయ్య, మస్తీన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్శనం శంకర్, దర్శనం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి

## రాష్ట్ర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 3**
తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ శుక్రవారం రాష్ట్రంలోని పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష్య (వ-ఘుఎంప్త్రఘు) పోర్టల్ వినియోగం, ఇంటి వద్ద నుంచే కేసుల నమోదు, డయల్-100 కాల్స్‌పై పోలీసుల స్పందన, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలు, కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధుల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ప్రతి పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని, డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు 14 కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధించబడిన కేసు గురించి డీజీపీ ప్రత్యేకంగా సమీక్షించారు.ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ మరియు ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజా గౌడ్లను డీజీపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్య జరిగిన వెంటనే సాక్ష్యాధారాలను శాస్త్రీయంగా సేకరించడం, సాక్షుల వాంగ్మూలాలను పకడ్బందీగా నమోదు చేయడం, కోర్టు విచారణ సమయంలో సాక్షులను సమర్థవంతంగా సిద్ధం చేయడం వల్ల నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేయగలిగినట్లు వివరించారు.ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి, ప్రస్తుత దర్యాప్తు అధికారులను డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ అభినందించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలి

## - ఆర్జేడి సోమిరెడ్డి.




**మహబూబ్‌నగర్. జూలై03(మీడియా టుడే):-**
కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలి అని ఎం. సోమిరెడ్డి శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు గ్రామీణ, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల జీవితాలను మార్చే విద్యా కేంద్రాలుగా నిలుస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అత్యుత్తమ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని నీట్, ఎంసెట్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు తదితర ఉన్నత స్థానాలను అధిరోహించాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) సోమిరెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీలో విద్యార్థినుల సంక్షేమం, వసతి సౌకర్యాల మెరుగుదలకు ఆర్జేడి. ఎం. సోమిరెడ్డి సూచనల మేరకు ఎస్.వీ.ఎస్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత సీ.ఎస్.ఆర్. నిధుల కింద సుమారు రూ.1 లక్ష విలువైన పలు ఆధునిక పరికరాలను అందించిందని. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ ఎం. సోమిరెడ్డితో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్‌కుమారి, జీసీడీవో అన్నఖాద్రి పాల్గొని కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు వాటిని అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినుల వినియోగార్థం 25 లీటర్ల సామర్థ్యం కలిగిన మూడు వేడి నీటి గీజర్లు, 15 కిలోల సామర్థ్యం గల ఆధునిక రోటీ మేకింగ్ మిషన్, 16 కిలోల స్టీల్ కుక్కర్, 20 లీటర్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది కూల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ పరికరాల ద్వారా కేజీబీవీలో విద్యార్థినులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ అవకాశాలను ప్రతి విద్యార్థిని పూర్తిస్థాయిలో వినియోగించు కుని తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని వారు సూచించారు .విద్యార్థినులు కేవలం వార్షిక పరీక్షల్లోనే కాకుండా నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రతి రోజు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు.బాలికల విద్యే కుటుంబాభివృద్ధికి, సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. ఒక బాలిక ఉన్నత విద్యను అభ్యసిస్తే ఒక కుటుంబమే కాదు, భావితరాల భవిష్యత్తు కూడా మారుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలకు సహకరిస్తున్న ఎస్.వీ.ఎస్, సంస్థ సేవలను ఆర్జేడీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్‌కుమారి మాట్లాడుతూ.... విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలనను లని సూచించారు. కేజీబీవీల్లో అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు తెలిపారు.ఆర్ జె డి ప్రత్యేక చొరవతో కేజీబీవీ విద్యార్థులకు నిత్యం అవసరమైన పరికరాలను అందజేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. విద్యాభివృద్ధికి తో పాటు విద్యార్థుల వసతుల కల్పనకు కృషి చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్.వీ.ఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్తంభం ప్రతిష్టతో భక్తుల కోలాహలం

## లక్ష్మీ నారసింహుడి సన్నిధిలో కొనసాగుతున్న వైదిక క్రతువులు



**మీడియా టుడే న్యూస్,గీసుకొండ,జూలై 03**

శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కొమ్మాల గ్రామంలో 02.07.2026 నుండి 05.07.2026 వరకు జరగనున్న నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం యాగశాలలో అగ్ని ప్రతిష్ట,ధ్వజ స్థంభానికి పంచ గవ్యాదివాసం, సాయంత్రం జలా దివాసం జరిగాయి.ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రసాద్,అర్చకులు రామాచార్యులు, ఫణీంద్ర,విష్ణు,దాత వేములపల్లి సంతోష్ దంపతులు, సర్పంచులు యమున ప్రవీణ్, రాఘవేంద్ర, జ్యోతి,సిబ్బంది,పుర ప్రముఖులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూట్ బ్యాగుల పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-జూలై 3:**

రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగుల వంటి ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్రెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మకంటి నవీన్, ఆడెపు రాంప్రసాద్, గోపాల్, వాసం రాజేందర్, పులి రమేష్, సత్యనారాయణ, అశోక్, భోగ రాజేశం, అనుమండ్ల తేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

**రాయికల్-మీడియా టుడే-జూలై 3:**



జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ పేషెంట్ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి శాస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ ను సంప్రదించగా ఆయన కరీంనగర్ వెళ్లి అపోలో ఆసుపత్రిలో రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో 12సార్లు రక్తదానం చేసిన జగదీశ్వర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్షరాభ్యాస కార్యక్రమం




**రాయికల్-మీడియా టుడే-జూలై 3:**

రాయికల్ మండలం మంగ్యానాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంతో సర్పంచ్ మాలోతు తిరుపతి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

**రాయికల్-మీడియా టుడే-జూలై 3:**



జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ పేషెంట్ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి శాస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ ను సంప్రదించగా ఆయన కరీంనగర్ వెళ్లి అపోలో ఆసుపత్రిలో రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో 12సార్లు రక్తదానం చేసిన జగదీశ్వర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జీతాల పెంపుకై ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల పోరుబాట

**-జూలై ఏడు నుంచి మూడు రోజుల ఆందోళన. - -జూలై తొమ్మిదిన ఛలో హైదరాబాద్.**

**- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి. సురేష్.**

**-జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా కి ఆందోళన నోటీసులు అందజేసిన ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులు.**

**మహబూబ్‌నగర్. జూలై03(మీడియా టుడే):-**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ జిల్లా, ఏరియా, సి హెచ్ సి ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు తక్షణమే వేతనాల పెంపుకై మూడు రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల రాష్ట్రవ్యాప్త పోరుబాటకి శ్రీకారం చుడుతున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ తెలిపారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 7 నుండి 9 వరకు నిర్వహించే తలపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల ఆందోళన నోటీసులను శుక్రవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగా అజ్మీరకి ఆసుపత్రి కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా .సురేష్ మాట్లాడుతూ;- ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు మూడు సంవత్సరాల కాలపరిమితితో నిర్వహిస్తున్నదని అయితే ప్రస్తుత ఏజెన్సీలు మూడు సంవత్సరాల వ్యవధి ముగిసిపోయి ఏడాది పూర్తిగా కావచ్చిన కొత్త ఏజెన్సీ నిర్వాహనకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేయకుండా పాత ఏజెన్సీల కాంట్రాక్టర్లకే కొనసాగించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుత నడుస్తున్న ఏజెన్సీలు ప్రభుత్వ నిర్ణయించిన వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపులు పారదర్శకంగా లేవని కార్మికుల వేతనాల చెల్లింపుల్లో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

# విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదు

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే జూలై3:**

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు.శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రైవేటు భవనంలో కొనసాగుతుండటంతో మరుగుదొడ్ల సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారంతో నేరుగా పాఠశాలకు చేరుకుని పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే భవనం యజమానిని పిలిపించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.విద్యార్థుల సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.వెంటనే మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, స్నానాల కోసం నీటి నల్లాల ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వంవిద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులను ఇబ్బందులగు గురిచేస్తే సహించేది లేదని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకుమెస్,కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు తెలిపారు.భూపాలపల్లి నియోజకవర్గంలోని గాంధీనగర్ వద్ద సమీకృత (ఇంటిగ్రేటెడ్) పాఠశాల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవిత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు ఉన్న సమస్యలను నిర్భయంగా అధికారులదృష్టికి తీసుకురావాలనిసూచించారు. తల్లిదండ్రులకష్టాన్నిగుర్తుంచుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, పాఠశాలకు, గ్రామానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాల కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడబ్ల్యూఐడీసీ ఏ ఈ జీవన్ , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,సర్పంచ్ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలుఅపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవనం ముట్టడి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపు

**మోతే జూలై 03 (మీడియా టుడే)-:**

మండలంలోని హుస్సేనాబాద్ లో నిర్వహించిన సంఘం మండల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూఅసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతె మండలం హుస్సేనాబాద్ గ్రామంలో సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సంఘం మండల స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశంలో మాట్లాడుతూ, వికలాంగుల సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు నేటికీ ఎలాంటి చొరవ చూపడం లేదని అందుకే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ను ముట్టడించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మెడలు వంచి, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలను న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, రాష్ట్ర చరిత్రలోనే సంచలనాత్మక సంఘటనగా నిలిచిపోయేలా “గాంధీ భవన్ ముట్టడి” కార్యక్రమానికి సంఘం గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు సిద్ధం కావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై తక్షణమే స్పందించి ఎన్నికల సమయంలో చెప్పిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్లను 6000 పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు వందశాతం రాయితీపై ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్నికల సమయంలో చెప్పిన హామీ మేరకు రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వికలాంగుల అట్రా చిట్టి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర డిజిపి స్థాయిలో ఉన్నతమైన కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు మరియు ఇతర హక్కులను అమలు చేయాలని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ



ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా రాష్ట్రంలో త్వరలో జరగబో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోను వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి చట్టం చేయాలని వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే, గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ సంఘం మండల నాయకులు హుస్సేనాబాద్ మాజీ సర్పంచ్ ఆంధ్ర రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యాలు పెరిగేలా, చదువు పట్ల ఆసక్తి పెంచేలా విద్యను బోధించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ రూరల్ :జూలై 03, 2026**
**మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

విద్యార్థుల నైపుణ్యాలు పెరిగే విధంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,



శుక్రవారం రాత్రి నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం, వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధానాలను అనుసరిస్తూ ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు నేర్చుకున్న సబ్జెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల పదాలకు సంబంధించి విద్యార్థులతో ఆటలను ఆడించారు. ఈ తనిఖీలో డిటిడివో అంబాజీ, తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంకి వైద్య పరీక్షలు మరియు చికిత్స కొసమ్ అవసరమైన పరికరాలు అవసరమని కమిషనర్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ ద్వారా కోరడం జరిగింది.కలెక్టర్ ఆదేశాల మేరకు పరికరాలు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుండి కొనడానికి ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అధ్యక్షతన తేదీ 03.07.2026 రోజున ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి వారికి ఆసుపత్రికి కావలసిన పరికారాలతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి అన్నీ విధాలా సహకరించాలని కోరడం జరిగింది.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఆసుపత్రి వైద్యాధికారి డా స్వప్న రాథోడ్ ఆసుపత్రిలో జరిగే సాధారణ ప్రసవాలను పెంచే విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ఆసుపత్రి అభివృద్ధి కోసం మంచి చర్యలు తీసుకుంటున్నారని అభినందిస్తూ మా యొక్క పరిపాలన కాలంలో ఆసుపత్రి అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తూ ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చే ప్రణాళికా కూడా చేస్తానని చెప్పడం జరిగింది మరియు ట్రామ కేర్ సెంటర్ ని ఏర్పాటు చేయడానికి కూడా తనవంతుగా ప్రయత్నిస్తానని చెప్పడం జరిగింది.ప్రస్తుతం కొనసాగుతున్న 10 పడకల డయాలసిస్ పడకలను కూడా పెంచే ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది.సానిటేషన్ సిబ్బంది జీతాలు సకాలంలో చెల్లించడానికి మరియు కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ సిబ్బందికి కొనసాగింపు ఉత్తర్వులు వచ్చేలా కృషి చేస్తానని చెప్పడం జరిగింది.ఈ యొక్క సమావేశంలో కమిటీ సబ్యులు,కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జి. అశోక్ మరియు పాము అనిత,జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త పర్యవేక్షకులు డాక్టర్ వై సూర్య శ్రీ రావు మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఆస్పత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పారిజాత,రెండో వార్డ్ కౌన్సిలర్ మార్తమ్మ,మహిళా సమాఖ్య మండలి అధ్యక్షులు పిక్క మమత,లోకల్ రోటరీ అండ్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జనగామ ఉపేందర్ రెడ్డి కమిటీ సభ్యులుగా పాల్గొనడం జరిగింది.వీరితోపాటు ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రఘు,డాక్టర్ బి.స్వప్న, జూనియర్ అసిస్టెంట్స్ అతీఫ్ మరియు గణేష్,హెడ్ నర్స్ ఊర్మిళ,లక్ష్మీ కుమారి,స్టాఫ్ నర్స్ సమీన క్యాతూన్,రజిత,ఆరోగ్య మిత్ర కాటమయ్య,ఆఫీసు సిబ్బంది మరియు ల్యాబ్ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చేకూరిని మర్యాదపూర్వకంగా కలసిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**నిడమనూరు మండలం నల్లగొండ జిల్లా**
**మీడియా టుడే రిపోర్టర్**



నిడమనూరు మండలం,శాఖాపురం నందు,మాజీ ఎంపీపీ,సీనియర్ నాయకులు, చేకూరి హనుమంత రావు గారిని ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.హనుమంతరావు గారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్సీ గారితో పాటు మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ.రమేష్, న్యాయవాది ఉన్నం చిన్న వీరయ్య,నాయకులు బొల్లం సైదులు యాదవ్ ఉన్నారు.

# కొలనుపాకలోని ఏవిఎం గార్డెన్లో రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్

**మీడియా టుడే, జూలై03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం శుక్రవారం రోజు గాదె సోమిరెడ్డి కుమారుడు ప్రణయ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం స్థానిక కొలనుపాకలోని ఏవిఎం గార్డెన్లో జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్.ఈ కార్యక్రమంలో కొలనుపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆకుల సోమన్న,బండ వీర మల్లయ్య, టీచర్ రామ్ రెడ్డి,కొల్లూరు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, కాయితి నరసింహారెడ్డి, రాఘవపురం గ్రామం మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్,ప్రఫుల్ చంద్ర,ముత్యంరెడ్డి,శనిగరం శ్రీనివాస్,కాయితి అంజిరెడ్డి, మామిడాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103